ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




గురువారం 13- 03- 2025
సంపుటి: 26 సంచిక: 300

Thursday 13 -03- 2025
Vol.No 26 Issue No 300

హైదరాబాద్
Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.4.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in


## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు



- అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు
- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్

హైదరాబాద్,మార్చి12 : అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమం తులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణ మాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్

మిగతా 2లో..

## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేకపోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్



హైదరాబాద్,మార్చి12 : తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు. ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని

మిగతా 2లో..

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

- 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్




న్యూఢిల్లీ,మార్చి12 : భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అరెస్టు చేసినట్లు 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజ్యసభలో ఈమేరకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. భారత్-బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రో లింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు,నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతు న్నామన్నారు. బీఎస్‌ఎఫ్ నేతృత్వంలోని 15

మిగతా 2లో..

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

- స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



హైదరాబాద్,మార్చి12 :బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదన్న విమర్శల నేపథ్యంలోఈసారి అసెంబ్లీకి హాజరు

మిగతా 2లో..

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

- ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది
- ఎంపి సుధామూర్తి స్పష్టీకరణ

మిగతా 2లో..




న్యూఢిల్లీ,మార్చి12 :జాతీయ విద్యా విధానం లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న తరుణంలో రాజ్యసభ ఎంపి సుధామూర్తి ఎన్ఇపికి మద్దతు పలికారు. భాషలు నేర్చుకోవడంలో తప్పులేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ, ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ.. త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు. 'ఒక వ్యక్తి అనేక భాషలు

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



మిగతా 2లో..

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ
- బిఎసి సమావేశంలో నిర్ణయం



మిగతా 2లో..

హైదరాబాద్,మార్చి12 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు

## ముడి ఉక్కు ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద దేశంగా భారత్

- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు



న్యూఢిల్లీ,మార్చి12 : ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన, అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-

మిగతా 2లో..

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించారు
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,మార్చి12 : గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు.

మిగతా 2లో..

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ



హైదరాబాద్,మార్చి12 : తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మిగతా 2లో..

## మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యాఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



మిగతా 2లో..

అమరావతి,మార్చి12 : తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో

## దశలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

- ఫీజులు చెల్లించకుండా బకాయి పెట్టిన జగన్ ప్రభుత్వం
- మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ హామీ



మిగతా 2లో..

అమరావతి,మార్చి12: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు



వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్

అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడిం చారు. గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్-బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.

## ముడి ఉక్కు ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద దేశంగా భారత్

పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో ఎస్‌ఆర్టీఎంఐ వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ఎ÷-లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోడీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. అయితే, 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ తో జీడీపీ వృద్ధిని అధిగమించింది.. ఇది ఆర్థికాభివృద్ధిలో కీలకమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎస్‌ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తుండటంతో పాటు నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్‌అండ్ డీ పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని శ్రీనివాస వర్మ చెప్పుకొచ్చారు.

## దశలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకు వస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

హైదరాబాద్,మార్చి12 : అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

కావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్‌ఎస్‌ఎల్పీలోపార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసపుస ఓతినితిబబిుస ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7-8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు' అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. 'ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు. విద్యార్థులు చదువుకునే హక్కును హరించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.

# గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎ÷-లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపో తున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంట్యూ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి12:సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి : హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,మార్చి12 : ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# సంపాదకీయం

## మోడీకి ప్రత్యామ్నాయం ఏదీ!!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయో జనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు.

అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలుదేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలిసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# పొన్నాలలో పోలీస్ డిపార్ట్మెంట్ సంబంధించిన పెట్రోల్ పంపు ప్రారంభించిన కలెక్టర్ పోలీస్ కమిషనర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి12-మార్చి: తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా నిర్మించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్.

క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట వేయడం జరుగుతుంది

ఎలాంటి కల్తీ లేకుండా పోలీస్ పెట్రోల్ పంపు లో స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ లభిస్తుంది

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ మేడమ్ ఇరువులు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ పెట్రోల్ పంపులో డీజిల్/ పెట్రోల్ ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ క్వాంటిటీగా ఉంటుందని తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్/ డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా సుశాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు/ సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మార్చి 12: మహిళభివృద్ది మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సిద్దిపేట కలెక్టరేట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ గారు ముఖ్య అతిథిగా హాజరై మహిళా దినోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడటం జరిగింది. ప్రతి మహిళ ధైర్యంగా అన్ని రంగాల్లో ముందు వుండాలని, రోజు రోజుకు మారుతున్న పరిస్థితి లకు అనుగుణంగా రోజు వారి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ అందుబాటులో వున్న అన్ని వనరులను ఉపయోగించుకుంటూ మహిళలు మరింత శక్తి వంతం గా మారాలని మాట్లాడటం జరిగింది. ఆడ మగ తేడా లేకుండా అందరూ సమానం అనే భావనతో ముందుకు వెళ్లాలని, జెండర్ సెన్సిటివిటీ తో వుండాలని మాట్లాడటం జరిగింది.అలాగే ప్రతి మహిళ సాధికారత వైపు అడుగులు వేసే దిశగా ప్రతి మహిళా కూడా సమానత్వం దిశగా ముందుకువెళ్ళలని, అసమానతలు లేకుండా ,లింగ వివక్షత లేకుండా అందరూ సమానం అనే ధోరణితో వుండాలనే విషయాన్ని మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం మహిలలకు అందుబాటులో వున్న హక్కులను, చట్టాలను గురించి మాట్లాడటం జరిగింది. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం గురించి ముఖ్య అతిది మాట్లాడటం వివరించడం జరిగింది. ప్రతి విభాగం లో మహిళలకి బెస్ట్ ఎంప్లాయ్ గా గుర్తిస్తూ , అలాగే వివిధ నైపుణ్యాలు గా విద్యార్థులకు మరియు రిటైర్డ్ అయినా అంగన్వాడి టీచర్ & హెల్పర్ కి సన్మానం చేయడం జరిగింది. భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిగ్నేచర్ క్యాంపెయిన్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ గారు, జిల్లా సంక్షేమ అధికారి గారు, అగ్రికల్చర్ ఆఫీసర్ గారు, హార్టికల్చర్ ఆఫీసర్ , గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గారు, షీ టీం & భరోసా ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు, జిల్లా కొఆపరేటివ్ ఆఫీసం, SETWIN కోఆర్డినేటర్ గారు, ప్రకృతి NGO foundar గారు, SWORD NGO CEO గారు, సీడీపీవో గార్లు తదితరులు పాల్గొన్నారు.

# నేను నమ్మిన నాయకుడు కాంగ్రెస్ జెండా వదిలిపెట్టలేదు....!

**నేను నా నాయకుడిని వదిలిపెట్టలేదు....!**
**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతల స్వీకారం..**
**రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..**
**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**





సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర): రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. మార్కెట్ చైర్మన్‌గా కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్, సభ్యులుగా ధరావత్ వీరన్న నాయక్, దాసరి తిరుమలరావు, నకిరేకంటి బాలకృష్ణ, పి.వెంకన్న, గొపగాని పెదవెంకన్న, ఎం.దామోదర్‌రెడ్డి, ఏ.కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నరసింహాచారి, షేక్ అబ్దుల్ కరీం, ఉప్పల సత్యనారాయణ, మాడ్గుల నవీన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,రైతులందరికీ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయనున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే మార్కెట్ లో పెద్ద ఎత్తున అభినందన సభ కూడా నిర్వహిస్తామని తెలిపారు. సీనియర్ నాయకులు అనుభవం కలిగిన వారితోనే మార్కెట్ పాలకవర్గం ఏర్పడిందని మార్కెట్ పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘువీర్ రెడ్డిలతో పాటు పెద్దలు కుందూరు జానారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మార్కెట్ కు చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 ( విజన్ ఆంధ్ర ) : దివ్యాంగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు. దివ్యాంగులకు అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలలో పలు సమావేశాలలో ఆరు వేల రూపాయల వరకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వికలాంగుల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుర సుధీర్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదురుకొంటున్న పలు ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ చూపాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ పెన్షన్ పెంచకపోవడంతో వికలాంగుల సమాజం ప్రస్తుతం ఇస్తున్న 4000 పెన్షన్ తమ అవసరాలకు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పింఛన్ను 6000 పెంచే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయడంతో పాటు రాష్ట్రంలో వికలాంగులపై రోజురోజుకు పెరిగిపోతున్న దాడులు అత్యాచారాలు అఘాయిత్యాలను అరికట్టేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకునేలా అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు పరిగి మండల్ అధ్యక్షులు పసుల చెంద్రయ్య, దోమ మండల్ అధ్యక్షులు ఎం. చుక్కయ్య శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# టీజీ క్యాబ్ 81 పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్నెనీ రవీందర్ రావు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ 81వ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు. ఈ సందర్బంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు మరియు పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై,వ్యవసాయ రుణాలు,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. అనంతరం నూతనంగా నియమితులైన ఆర్సిఎస్ (రిజిస్ట్రార్ ఆఫ్ కో – ఆపరేటివ్ సోసైటీస్) సురేంద్ర మోహన్ ఐఏఎస్ ని రవీందర్‌రావు బోర్డు డైరక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సమావేశంలో డైరక్టర్లు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, అడ్డి బోజా రెడ్డి, మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు,కుంట రమేష్ రెడ్డి,ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు,మెహనయ్య, ఆర్సిఎస్ సురేంద్ర మోహన్ (ఐఏఎస్), ఆడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాస రావు,నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్ ,టేస్కాబ్ సీజిఎం జ్యోతి , జిఎంలు సురేఖ,సుజాత,లత మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు...

# రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు మహిళా సంక్షేమానికి కేటాయించాలి

**114 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో స్త్రీ పురుష సమానత్వం కోసం పోరాడుదాం**
**ఎ ఐ యప్ డి డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి**
**అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర బడ్జెట్లో 20'/, నిధులు మహిళా సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.**

శేరిలింగంపల్లి మార్చి 12 (విజన్ ఆంధ్ర ): తేది:-12-3-2025 రోజున అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (AIFDW) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బడ్జెట్లో మహిళా సంక్షేమానికి 20'/, నిధులు కేటాయించాలని డిమాండ్ తో రాష్ట్ర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో AIFDW గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వి అనిత అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఉద్దేశించి ఉద్దేశించి సంఘం రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దేశంలో నేడు స్త్రీలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురి అవుతుంది అని ఇప్పటికీ 114 అంతర్జాతీయ మహిళా దినోత్సవం లు జరిగిన భారతదేశంలో పాలకులు ఎవరైనా స్త్రీ హక్కుల పరిరక్షణ లో భద్రతలో ఘోరంగా వైఫల్యం చెందారు అని 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రోజు రోజుకు స్త్రీని బానిస సమాజం నాటి స్తితికి నెట్టి వేసే కుట్రలు అనేకం చేస్తుంది అని స్త్రీ బానిసగా ఇంట్లో పడి ఉండాలి అని ఆదేశిస్తున్నది అని ఈ విదానాన్ని నేటి మహిళ సమాజం సావిత్రి భాయి పోరాట స్ఫూర్తితో తిప్పి కొట్టాలని, స్త్రీ పురుష సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు మొదలైన శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో మహిళా సంక్షేమానికి 20'/, నిదులు కెటాయించాలని గ్రామ స్థాయి నుంచి మహిళలను ప్రోత్సహించడం, ప్రశ్నించే చైతన్యం కల్పించటం ఎ ఐ యప్ డి డబ్ల్యూ నాయకత్వం, కార్యకర్తలపై ఉందని ఈ అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి శివాని, బి విమల,జి లలిత, స్థానిక మహిళ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి



శేరిలింగంపల్లి మార్చి 12 (విజన్ ఆంధ్ర): మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ కి చెందిన షాహిద బేగం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని .మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ కి చెందిన షాహిద బేగం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయలుగా మంజూరి అయినవి అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. .ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు MD ఇబ్రహీం, మహమ్మద్ బేగ్ , పరుశరాం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

## షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు ఎంతో న్యాయం జరుగుతుందని, పేదలకు లబ్ధి చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద సెలెక్ట్ చేసి ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మంజూరైన 28 ఇండ్లకు సంబంధించి బుధవారం లాంచనంగా భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అసలైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గత పాలకులు 10 ఏళ్లలో ఎక్కడ కూడా నిరుపేదలకు ఇండ్లు కట్టించలేదని మాటలతో గొప్పలు చెప్పుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మార్చి 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం నుంచి పరమేశ్వర చారి, బీఆర్ఎస్ నుంచి యుగంధర్ రెడ్డి, బిజెపి నుంచి రామన్ గౌడు, అరవింద్, కాంగ్రెస్ నుంచి త్రినాథ్, టిడిపి నుంచి శంకర్, బీఎస్పీ నుంచి భరత్, తదితరులు ఉన్నారు.

# డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే పక్కాగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మార్చి 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలో డిజిటల్ క్రాప్ బుకింగ్ (పంటల నమోదు) సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావు పల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నాగరాజు అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పంట వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.రైతులు సాగు చేస్తున్న పంటకు సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా క్రాప్ బుకింగ్ సర్వేలో నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుతో మాట్లాడుతూ ఏ రకం వరి వేశారు, పంట సాగు చేయడానికి అనుకూలమైన వాతావరణం ఉందా, నీటి వనరుల కోసం దీనిపై ఆధారపడ్డారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఎక్కడ కొంటున్నారు? ట్రేడర్లు నాణ్యమైన ఎరువులు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు.

# శ్రీ చైతన్యలో మూడోరోజూ దాడులు

హైదరాబాద్,మార్చి12 : శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మార్చి 12: సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a ) నుండి (f ) మరియు 22 (2) (a) & ( b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 14-03-2025 ఉదయం 6:00 నుండి 29-03-2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు మీటింగ్ నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 14-03-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 29-03-2025 ఉదయం 6 గంటల వరకు అమలులో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 BNS, సెక్షన్ 70(A), 70(B) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# పసుపు పంటకు మద్దతు ధర కోసం రెండో రోజు కొనసాగిన రైతన్నల ధర్నా

## -మార్కెట్ యార్డులో రైతు సంఘాల నిరసన




నిజామాబాద్ , మార్చ్ 11:(విజన్ ఆంధ్ర): పసుపు పంటకు మద్దతు ధర లేక ఆర్థికంగా నష్టపోతున్నామని ఈ నాము ప్రక్రియ వద్దు.. బహిరంగంగానే ధర నిర్ణయించాలంటూ పసుపు రైతులు డిమాండ్ చేశారు. నిన్నటికి నిన్న బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసిన పసుపు రైతులు మంగళవారం మధ్యాహ్నం మార్కెట్ యార్డ్ కార్యాలయం ఎదుట రైతు సంఘాలతో కలిసి పసుపు రైతులు ధర్నా చేపట్టారు. మార్కెట్లో పసుపుకు ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పసుపు రైతులు వాపోయారు. మా కష్టాలు అన్నీ ఇన్ని కావని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డులో వ్యాపారులంతా సిండికేట్ అయి మాకు ధర రాకుండా చేస్తున్నారని పసుపు రైతులు ఆరోపించారు. సాంగ్లీ మార్కెట్ ధర కంటే మాకు ఎందుకు తక్కువ వస్తుందని అధికారులను ప్రశ్నించారు. ఈ ఆన్ లైన్ ప్రక్రియ మాకు వద్దు బహిరంగంగానే ధర నిర్ణయించి, ధర ఎక్కువ వచ్చేలా మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎకరా లక్ష 70వేలకు పెట్టుబడి పెట్టి పసుపును పండిస్తే ధర రాక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వెల్లడించారు. అసలు ఏం జరుగుతుంది, మార్కెట్ యార్డులో జరుగుతున్న తంతుపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టాలని కోరారు. వెయ్యి రూపాయల బోనస్ ప్రకటించి మంచి ధరను నిర్ణయించి సిండికేట్ వ్యాపారుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. పసుపు కొనుగోలు దారుల్లో ఒకరు అన్నీ తానే వ్యవహరించి పసుపు రైతులకు తీవ్రంగా నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. ప్రజా సంఘాలతో పసుపు రైతులు మార్కెట్ యార్డ్ కార్యాలయం ఎదుట మాకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లమంటూ భీష్మించుకొని కూర్చున్నారు. ఇప్పటివరకు పసుపు యార్డుకు 50వేల పసుపు బస్తాలు వచ్చాయి. హోలీ పండుగను పురస్కరించుకొని వరుస సెలవులు రావడంతో పసుపు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తోట్ల ఎల్లమ్మ సహిత పరశురామ నాగప్రతిష్ఠ మహోత్సవం

## - శివారెడ్డిపేట్ పిఏసిఎస్ డైరెక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 11 ( విజన్ ఆంధ్ర ) : గ్రామ దేవతలను భక్తిప్రపత్తులతో ఆరాధించి పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని శివారెడ్డిపేట్ పిఏసిఎస్ డైరెక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో ఎల ఎల్లమ్మ తోటలో తోట్ల ఎల్లమ్మ సహిత పరశురామ నాగ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మంది మహిళలు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఊరేగింపు సమయంలో పోతురాజుల విన్యాసాలు, అమ్మవారు అనుగ్రహ అవతారంలో విన్యాసాలు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం ఆహూతులను పరవశింపజేశాయి. ఎన్నెపల్లిలోని పోచమ్మ దేవాలయం నుండి ఎల్లమ్మ తోటలోని తోట్ల ఎల్లమ్మ సహిత పరశురామ ఆలయం వరకు బోనాలు తీసి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం భక్తులు భక్తిశ్రద్ధలతో అర్పించారు. అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటకాలను నైవేద్యంగా అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగ్గరి రత్నారెడ్డి, స్థానిక కౌన్సిలర్ చిట్యాల అనంత్ అంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, వెంకటాపూర్ తండాకు చెందిన నేనావత్ పరశురాం నాయక్, నేనావత్ నరేందర్ నాయక్, ఎన్నెపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా పాల్గొని అమ్మవారి దివ్యాశీస్సులు పొందారు. అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని అర్పించిన అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు గ్రామ దేవతకు కోడిపుంజులు, మేకపోతులు అర్పించి ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎల్లమ్మ తోటలో కొలువైన ఎల్లమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో కొలిచిన వారికి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చుతారని నమ్ముతారు.

# భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

**దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కిన భగత్సింగ్, రాజగురు, సుఖదేవ్లల స్ఫూర్తితో పోరాడుదాం**

**పోస్టర్ ఆవిష్కరణ చేసిన పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు.**



ఖమ్మం, మార్చి 11 (విజన్ ఆంధ్రా): దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు పోస్టర్ లను బుధవారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నాటి యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంఖ్యలు వేసి, యుత ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూయించక పోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ పి వై ఎల్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ పి వై ఎల్ నాయకులు లక్ష్మణ్ ప్రమోద్ శివ రాకేష్ పిడిఎస్యు నాయకులు వినయ్ యశ్వంత్ సాదిక్ పృథ్వి వెంకటేష్ ప్రసాద్ పి వెంకటేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దోషులను దేశ బహిష్కరణ చేసి కఠినంగా శిక్షించాలి

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్

జన్నారం, మార్చ్ 12 (విజన్ అంధ్ర) : అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దోషులను దేశ బహిష్కరణ చేసి కఠినంగా శిక్షించాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తిమ్మాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ అన్నారు. బుధవారంరోజు న జన్నారం మండలకేంద్రంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని నగ్నూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్ర హానికి చెప్పుల దండ వేసిన దుండగులను అధికా రులు వెంటనే అరెస్ట్ చేసి దుండగులను దేశ బహి ష్కరణ చేస్తూ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చే స్తున్నట్లు అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన రాసిన రా జ్యాంగం ద్వారా ప్రతి మనిషికి స్వేచ్ఛ, స్వాతంత్రం సమాన హక్కు కలిగిందని అంతటి మహోన్నతమై న వ్యక్తి విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నేతకని యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దుర్గం సంతోష్ నేత, రాష్ట్ర విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కమెర అనూష, తదితరులు పాల్గొ న్నారు

# నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మార్చి12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సి బి ఎఫ్ నిధులతో నిర్మిస్తున్న ఆరు అదనపు తరగతి గదులు, బాలికల పాఠశాలలో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మిస్తున్న రెండు తరగతి గదులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి జెడ్పిహెచ్ఎస్ లో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మిస్తున్న రెండు మరుగుదొడ్లను కూడా నిలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవిందు నాయక్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈలు నరేష్, కార్తీక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శివనగర్ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం

## - బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 12 ( విజన్ ఆంధ్ర ):వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ ఏసీ రెడ్డి నగర్ పరిధిలో విగ్రహ కమిటీ అధ్యక్షులు రేణుకుంట్ల శివ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం సమక్షంలో అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు అతిథిగా హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు అభినందనీయమని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానముందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలని తెలిపారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ గారి కృషి ఎంతో ఉందన్నారు.

# ప్రైమ్ కార్ డిటేయిలింగ్ ప్రారంభం

## - ప్రొప్రైటర్ కుమ్మరి గోపాల్ తనయుడు కుమ్మరి సుమిత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ. 12 ( విజన్ ఆంధ్ర ) : వాహనదారులకు తమ వాహనాలు నిరాటంకంగా కొనసాగేందుకు ప్రైమ్ కార్ డిటేయిలింగ్ అందుబాటులో ఉన్నదని ప్రొప్రైటర్ కుమ్మరి గోపాల్ తనయుడు కుమ్మరి సుమిత్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడికి వెళ్ళే మార్గంలో ప్రైమ్ కార్ డిటేయిలింగ్ ప్రముఖ రాజకీయ ప్రతినిధి వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కుమ్మరి సుజాత కుమ్మరి మారుతిల సోదరుడు కుమ్మరి అపర్ణ కుమ్మరి గోపాల్ ల తనయుడు కుమ్మరి సుమిత్ ప్రైమ్ కార్ డిటేయిలింగ్ ప్రారంభించారు. బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమెష్ కుమార్ తొడిగల సదానంద్ రెడ్డి పెద్దింటి నవీన్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 12 ( విజన్ ఆంధ్ర ): గ్లోబల్ హోప్ చాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యు ఓ) జయంతి అన్నారు. గ్లోబల్ హోప్ చాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాధలకు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యో చ్యోల్ కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రాయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారు అని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఆపిన రోడ్ల పనులకు అనుమతులు

## - సిద్దిపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో మంజూరు అయి రద్దు అయిన బిటి రోడ్ల పనులకు అనుమతులు..

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మార్చ్ 12: సిద్దిపేట నియోజకవర్గం లో 18 బిటి రోడ్లు, రూ. 45 కోట్ల 15 లక్షల పనులకు అనుమతులు.. - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు.ఫలించిన హరీష్ రావు కృషి.. పలుమార్లు లేఖలు వ్రాసి ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లన హరీష్ రావు గారు. సిద్దిపేట నియోజకవర్గం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన బిటి రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆపనులను రద్దు చేసారని.. రద్దు అయి ఆగిపోయిన పనులకు ప్రారంభించాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గత ప్రభుత్వం లో మంజూరు అయిన పనులు కక్ష పూరితంగా రద్దు చేసిన పనులు అపారని అని. నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో బిటి రోడ్ల నిర్మాణాలకు రూ.45 కోట్లు మంజూరు చేసామని ఈ ప్రభుత్వం రాగానే అ రోడ్ల పనులు రద్దు చేశారన్నారు. ఈ సందర్బంగా అ రద్దు చేసిన పనులకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కి, అధికారుల దృష్టి కి తీసుకెళ్లానని చెప్పారు.. ఈ సందర్బంగా అ రద్దు అయినా పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.. వేంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. - ఫలించిన హరీష్ రావు కృషి. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన 18 బిటి రోడ్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల పక్షాన సంబందిత మంత్రి కి, ఉన్నతాధికారుల కు పలుమార్లు లేఖలు పంపారు, వారి దృష్టి కి తీసుకెళ్లారు..హరీష్ రావు గారి చొరవ కృషి ఫలితంగా నేడు రద్దు అయిన పనులకు అనుమతులు లభించాయి.- ఈ క్రింది బిటి రోడ్ల నిర్మాణ పనులకు అనుమతులు



1.రామంచ - చంద్లాపూర్ పిఆర్ రోడ్డు నుండి సిరిసిల్ల కు అనుసంధానం చేసే రోడ్డు వరకు బిటి రోడ్డు మరియు డ్రెయిన్ నిర్మాణం. -రూ. 1కోటి 97 లక్షలు 2.పెద్దకోడూర్ గ్రామం నుండి చిన్నకోడూర్ గ్రామం వరకు రాజీవ్ రహదారి ని కలిపే రోడ్డు - రూ.1కోటి 52 లక్షలు

3.కిష్టాపూర్ గ్రామం SC కాలనీ నుండి గుండారం వరకు రోడ్డు మీద బిటి రోడ్డు నిర్మాణం రూ. 2కోట్ల 65 లక్షలు

4.సిద్దిపేట హుస్నాబాద్ రోడ్డు నుండి మిట్టపల్లి - మందపల్లి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం - రూ.4కోట్లు లక్షలు

5.బక్రిచెప్యాల గ్రామం నుండి దర్గా దుద్దెడ వరకు రోడ్డు మీద బిటి రోడ్ నిర్మాణం రూ. 3కోట్ల 43 లక్షలు

6.గట్లమల్యాల రోడ్డు నుండి ఆరేపల్లి మీదుగా కొండంరాజపల్లి వరకు బిటి రోడ్డును నిర్మాణం - రూ. 4కోట్లు లక్షలు

7.రంగాయపల్లి గ్రామం నుండి తెనుగువానిపల్లి వరకు రోడ్డు మీద బిటి నిర్మాణం - రూ. 2కోట్ల 66 లక్షలు

8.మాచాపూర్ - రంగాయపల్లి పిఆర్ రోడ్ నుండి జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం -రూ.1కోటి 23 లక్షలు

9.రాజీవ్ రహదారి నుండి పొన్నాల పిఆర్ రోడ్డు వరకు జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం -రూ. 2కోట్ల 44 లక్షలు

10.చిన్నగుండవెల్లి గ్రామం నుండి రాంపూర్ గ్రామానికి రోడ్డు మీద బిటి నిర్మాణం -రూ. 2 కోట్ల 25 లక్షలు

11.సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామం నుంచి ఇర్కోడ్‌కు వెళ్లే రోడ్డులో బి.టి రోడ్ నిర్మాణం - రూ.4కోట్లు లక్షలు

12.సిద్దన్నపేట గ్రామం నుండి రాంపూర్ కు రోడ్డు నిర్మాణం - రూ.3 కోట్ల 7 లక్షలు

13.సికింద్లాపూర్ గ్రామం నుండి శివునిపల్లి మీదుగా చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం - రూ.3కోట్ల 60 లక్షలు

14.కస్తూరిపల్లి గ్రామం నుండి దర్గపల్లి గ్రామానికి రోడ్డు - రూ.2కోట్ల 3 లక్షలు

15.జక్కాపూర్ గ్రామం 2BHK వద్ద ఆర్ మరియు బి రోడ్డు నుండి కోడివారి కాలనీ మీదుగా జక్కాపూర్ విట్టలాపూర్ PR రహదారి వరకు బిటి రోడ్డు నిర్మాణం - 2కోట్ల 88 లక్షలు

16.కాచీర్‌పల్లి నుండి పిట్టలవాడ గంగాపూర్ గ్రామం వరకు రహదారి నిర్మాణం - 1కోటి 67 లక్షలు

17.నాగరాజుపల్లి గ్రామం నుండి మాచిరెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణం - 1 కోటి..

18.వెంకటాపూర్ గ్రామం నుండి అప్పలయచెరువు వరకు రోడ్డు నిర్మాణం - 75 లక్షలు

మొత్తం: 4515 (45 కోట్ల 15 లక్షల రూపాయలు)

# రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

### - మర్కుక్ మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్



గజ్వేల్ నియోజకవర్గం, 12 మార్చి (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కొన్నే జయమ్మ ముదిరాజ్ కు రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, ముదిరాజ్ మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్, ముదిరాజ్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకిషన్ ముదిరాజ్, ప్రభాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం..

### సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..



సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర): ఎడ్ల గోపయ్య సేవలు మరువలేమని, వారి సేవలు స్ఫూర్తిదాయకమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాపోల్ గుడి సమీపంలోని ఎడ్ల గోపయ్య విగ్రహం వద్ద ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమం మాలమహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ వర్ధంతి కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొప్పుల వేనారెడ్డి ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడారు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రాంతాలలో 60 సంవత్సరాల క్రితం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించుటకు సూర్యాపేట మాజీ శాసనసభ్యులు ఎడ్ల గోపయ్య ఎంతో సేవ తత్పరంతో హాస్టల్స్ స్థాపించి ఉచితంగా భోజనం, వసతి, విద్య కల్పించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప విద్యాదాత ఎడ్లగోపయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సూర్యాపేట గౌరవఅధ్యక్షులు బొల్లెద్దు దశరథ ,బొల్లెద్దు బుచ్చి రాములు, బొల్లెద్దు గోపయ్య, న్యాయవాదులు తల్లమల్ల హసేన్,ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, పిండిగ అశోక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్,ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి,నామ వేణు తదితరులు పాల్గొని ఎడ్ల గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

# త్వరలో మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు..!





కాప్రా/కీసర , మార్చి 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : త్వరలో మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పలువురు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తెలిపారు. జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యత నమోదు తో పాటు కార్యాలయం ఏర్పాటు విషయమై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టు యూనియన్లకు అతీతంగా స్వతంత్రంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రెస్ క్లబ్ లో సభ్యులు కాదలచిన వివిధ దిన పత్రికల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కింది నెంబర్లలో సంప్రదించవచ్చు. త్వరలో సమావేశం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు. మిగిలిన వివరాలకు మెరుగు చంద్రమోహన్ 99511 36595, బెలిదే అశోక్ గుప్తా 97002 81599 లలో సంప్రదించవచ్చు.

# మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి కూరపాటి సునీల్ మాదిగ

మధిర ఆర్సి మార్చి 11 (విజన్ ఆంధ్ర): మధిర కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహార నిరసన దీక్షలు రెండు రోజుకు చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు కనకపూడి శ్రీను మాదిగ,మధిర మండల అధ్యక్షులు మేకల రాజు మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నాయకులు కూరపాటి సునీల్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని తక్షణమే ఉద్యోగ నియమకాలు నిలిపి మాదిగ మాది గొప్పతనాలకు సమన్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థుల పట్ల పోలీసుల వైఖరి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చాలా దారుణమని కచ్చితంగా కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదని కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని మాదిగల విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని రాజకీయ పతనం తప్పదని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ఇచ్చిన మాట నిప్పుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.పట్టణ బిజెపి ముఖ్య నాయకులు దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలియజేయడం జరిగింది కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి మాదిగ విద్యార్థులకు న్యాయం చేయాలని తక్షణమే ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేయడం జరిగింది

# ముధోల్ నియోజక వర్గంలో ఆపదలో ఆదుకునే అపద్బాంధవుడు భోస్లే మోహన్ రావ్ పటేల్

**గూడు కోల్పోయిన రాథోడ్ దినేష్ గారి కుటుంబానికి అండగా మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్..**

**రాథోడ్ దినేష్ కుటుంబానికి తక్షణ సహాయం కింద ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సారుకులు కొంత నగదు ఆందజేత**

**మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఉండడానికి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ**



నిర్మల్ మ్యాచ్ 12 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ముధోల్ నియోజక వర్గం నర్సాపూర్ మండలం హనుమాన్ తండా గ్రామానికి చెందిన రాథోడ్ దినేష్ గారి ఇల్లు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది మరియు ఇంటి లోపల ఉన్న నిత్యావసర సరుకులు, ఇంటిలోని వస్తువులు బంగారం నగదు పూర్తిగా దగ్ధం అయ్యి రాథోడ్ దినేష్ గారి కుటుంబం రోడ్డున పడటంతో ఈ విషయం వివిధ మాధ్యమాల ద్వారా మరియు మండల నాయకుల ద్వారా మరియు హనుమాన్ తండా గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావు పటేల్ బాధిత రాథోడ్ దినేష్ కుటుంబీకులను పరామర్శించారు జరిగిన ఘటన పరిశీలించారు. బాధిత కుటుంబీకులను ఘటన పై అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధలో ఉన్న కుటుంబీకులను ఓదార్చారు.బాధిత కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్యేశం తో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో తక్షణ సహాయం క్రింద నిత్యావసర సరుకులు అందించారు మరియు ప్రస్తుత ఖర్చుల నిమిత్తం కొంత నగదు అందించి మానవత్వం చాటుకున్నారు. అంతేకాకుండా మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాథోడ్ దినేష్ గారి కుటుంబానికి తక్షణమే తాత్కాలికంగా ఉండడానికి ఇంటిని నిర్మించి ఇస్తానని మోహన్ రావ్ పటేల్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ గారు ముధోల్ నియోజకవర్గంలో పేద ప్రజల కోసమే మా ప్రజా ట్రస్ట్ ను స్థాపించామని నిరుపేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మా ప్రజా ట్రస్ట్ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని కోరారు. ముధోల్ నియోజక వర్గంలో ప్రమాదవషాత్తు (అగ్ని ప్రమాదం,పాముకాటు,షాట్ సర్క్యూట్, పిడుగు పాటు,వరద ప్రమాదం) అనుకోని సంఘటనలు జరిగితే మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించి బాసటగా ఉంటామని ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత కమిటీ. సభ్యులు సిందే దీక్షిత్ పటేల్, సీనియర్ నాయకులు గుద్దేటి నర్సయ్య,గొల్లమడ మాజీ సర్పంచ్ మహేష్ గారు, కల్లూరు మాజీ సర్పంచ్ లక్మన్ పటేల్, ,ఛత్రపతి, అరుణ్ మరియు హనుమాన్ తండా గ్రామస్థులు మండల నాయకులు మరియు ప్రజా ట్రస్ట్ టీం సభ్యులు పాల్గొన్నారు

# టీబి రోగులు పోషకాహారం, ఔషదాలు తప్పనిసరిగా తీసుకోవాలి..

### టిబి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర): పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు.నిక్షయ్ శివిర్ ద్వారా టి బి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు.టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు.జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు.ప్రతి ఒక్కరు ఆహారం మంచిగా తీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేడు అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం !!

### - కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం.

### - పాల్గొననున్న 300 మంది అంగన్వాడీ టీచర్లు,ప్రభుత్వ మహిళ అధికారులు





నందిగామ, మార్చ్12(విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నేడు గురు వారం మధ్యాహ్నం 2 గంటలకు షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడనుంది.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డివిజన్‌కు చెందిన సుమారు 300 మంది అంగన్వాడీ టీచర్లు మరియు ప్రభుత్వ మహిళా అధికారులు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మహిళా అధికారులను,విశిష్ట మహిళా అతిథులను ఘనంగా సన్మానించనున్నారు.కావున,అందరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ లు కోరారు.

# ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ కే.వి. చంద్ర శేఖర్ రావు

ఖమ్మం, మార్చి -12 ( విజన్ ఆంధ్ర ): మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam.dcourts.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి..

### పన్ను చెల్లించని గృహ యజమానులకు నోటీసులు జారీ చేసి జప్తు చేయండి..

### జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు..




సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట మున్సిపాలిటీ చెల్లించవలసిన ఇంటిపన్నులు,నల్లా బిల్లులు చెల్లించని గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారికీ రెడ్ నోటీసులు జారీ చేసి మున్సిపల్ జప్తు చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేసి ఇంటి నల్లా కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్,సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి పి.రాంబాబు అన్నారు, బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో బకాయి పన్ను ల వసూలు పై సమీక్ష సమావేశంనిర్వహించారు.100 శాతం పన్నులు వసూలు చేయనిచో సంబంధిత రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ ల జీతాలు నిలుపుదలచేయుట జరుగునన్నారు.టార్గెట్ ప్రకారం రోజుకు 26 లక్షలు వసూలు చేయాలని ఆదేశించారు.సెలవు దినాలలో కూడా పన్నులు వసూలు చేయాలని ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వబడదు అన్నారు.వివిధ శాఖలలో పనిచేయు ప్రభుత్వ ఉద్యోగులు,విద్యా సంస్థల వారు,ఇతర బకాయి దారులు వెంటనే మున్సిపాల్టీకి పన్నులు చెల్లించాలని చెల్లించనిచో తగు చర్యలు తీసుకోబడునన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి,ఆర్.ఐ లు నాగయ్య, గౌస్, అజీముద్దీన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

### గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మార్చి12 : గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం 13-03-2025


## మేలుకో.. తెలుగును ఆదుకో




ఖమ్మం, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : తెలుగు భాష అద్భుతమైన జీవద్భాష, సరళంగా,ఒత్తుల్లేకుండా రాయడానికి ఆస్కారమున్నదని, భాషా పరిశోధకులు, తెలుగు ఉపాధ్యాయులు చంద్రగిరి వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారంనాడు స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన తెలుగు లిపి -సరళత ఒత్తుల్లేకుండా... ఒత్తిడి లేకుండా తెలుగు రాయడం అనే అంశంపై నిర్వహించిన విస్తృతోపన్యాసం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.భాషలో లిపి మారుతున్న క్రమం లో అంతర్గతంగా ఒత్తులు వల్లనే భాష కష్టతరంగా మారుతున్నదని తెలిపారు.తాను పరిశోధనాత్మకంగా గుర్తించిన లిపి పరిణామ క్రమాన్ని విద్యార్థులకు వివరించారు.ఒత్తులో శబ్దం లేదని తెలిపారు.ఒత్తులకు స్థానలోపం కారణంగానే, భాషకు సంక్లిష్టత ఏర్పడుతుందని వివరించారు.మాతృభాషకు చిట్టచివరి వారసులు కావొద్దని విద్యార్థులను కోరారు .కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా.పి., రవికుమార్ వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.బానోత్ రెడ్డి , సీనియర్ తెలుగు అధ్యాపకులు , డా.సీతారాం, తెలుగు విభాగం అధ్యాపకులు డా.జె.అనురాధ,డా.కిరణ్,కోటమ్మ,డా.ఎం.వి.రమణ,డా.కె.కార్తీక్, శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల ఉత్సాహం..

### 25 శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకోవాలి..
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్..





సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర): ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్. ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎల్లారీస్ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఫీజు చెల్లి ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్ కు సంబంధించిన ప్రోసోడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 961 మంది ఫీజు చెల్లింపులు పూర్తి చేశారని ఎల్లారీస్ క్రింద 4 కోట్ల 88 లక్షల రూపాయలు రుసుము వసూలు అయిందని, ఈరోజు 36 మంది ఫీజు చెల్లింపు చేశారని ఎల్ఆర్ఎస్ క్రింద19,66,000 రుసుము వసూలూ అయిందని కలెక్టర్ వివరించారు. మిగతా దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు %ూ=ూ% చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రిబేటు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితువు పలికారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీలలో హెల్ప్ డస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు తమ సందేహాలను హెల్ప్ డస్కులలో సంప్రదించవచ్చు అని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్లైన్ లో సులభంగా అనుమతి లభిస్తుందని అన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని 10శాతం ప్రాసెసింగ్ చార్జెస్ కింద తీసుకుంటారని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ స్థలాలను ఎల్. ఆర్.యస్ ఫీజులు చెల్లించినట్లయితే వెంటనే ప్రొసీడింగ్ జారీ చేస్తామని తెలిపారు.26ఆగస్టు 2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ ఆర్ ఎస్ కొరకు ఒక వెయ్యి రూపాయలు చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి ఫీజులు 25 శాతం పొందాలని అన్నారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న కాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్టార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ శశికుమార్, ఆర్ఓ కళ్యాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం వీరభద్రస్వామి

### వైభవంగా ప్రారంభం కానున్న వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవం
### ఆలయ పూజారి మూతి వీరభద్రం



కారేపల్లి,మార్చ్ 12(విజన్ ఆంధ్ర): గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ పూజారి మూతి వీరభద్రం అన్నారు.సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీ పరిధిలో వేంచేసియున్న శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు శివ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడుతుందని ఆలయ పూజారి తెలిపారు.శుక్రవారం ఉదయం 8 గం10 నిమిషాలకు గణపతిపూజ,కలశస్థాపన, అఖండ దీపం రాత్రి 7 గం 9 నిమిషాలకు ఉత్తరాభాద్ర నక్షత్రాయుక్త కన్యా లగ్న పుష్కరాంశమున శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము అనంతరం శనివారం సాయంత్రం 6 గం 50 నిమిషాలకు రథ సేవ,ఆదివారం ఉదయం 10 గం 26 నిమిషాలకు కుంకుమ పూజ,సాయంత్రం 3 గం 32 నిమిషాలకు బోనాలు,సాయంత్రం 6 గం 50 నిమిషాలకు అగ్నిగుండ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి మూతి వీరభద్రం కోరారు.

# ఇటుక బట్టీల ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### -బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి




నిజామాబాద్ , మార్చ్12:(విజన్ ఆంధ్ర): నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి పేరు నియోజకవర్గంలో అందరూ మరచిపోయారని ఆయనను ఇటుక బట్టీల ఎమ్మెల్యే గా పిలుస్తున్నారని ఏద్దేవా చేశారు.జవహర్ నవోదయ పాఠశాలను రూరల్ నియోజకవర్గం లోని కలిగోట్ లో ఏర్పాటుచేయమని ఎంపీ సూచించడంతో స్థానిక తహసీల్దార్ 30 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని రిపోర్ట్ పంపించారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని నారాయణపేట రోడ్డులో గుట్టలు కొండలు ఉన్న స్థలాన్ని సూచించారాని దాన్ని అభివృద్ధి పరిచిందుకే కోట్లాది రూపాయలు అవసరం ఉంటుందన్నారు. కలిగొట్ వద్ద ఉన్న స్థలం అందరికి అనువైన ప్రదేశమని జాతీయ రహదారి కేవలం ఒకటిన్నర కిలోమీటర్ల దూరం మాత్రమే ఉందన్నారు. జిల్లాఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నోసార్లు కేంద్ర మంత్రులని కలిసి జిల్లా అభివృద్ధి కి నిధులు తెచ్చారన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి రెంజల్ మండలంలో ఉన్న పరిచయస్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకోసం సిఫారుసు చేయగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడ్డుకున్నారన్నారు.జవహార్ నవోదయాలు ముస్లిం నవోదయలుగా మారుస్తున్నారని విమర్శించారు.జిల్లా యంత్రాంగం ఏ రాజకీయ పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా కలిగోట్ స్థలాన్ని ఎంపిక చేసి నవోదయ విద్యాలయ సంస్థకు పంపించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఇందూరు జిల్లాలో బిజెపి ప్రభంజనం వల్లే ఓడిపోయానని నివేదిక ఇచ్చారన్నారు.గ్రామీణ నియోజకవర్గంలో గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆరు నెలల్లో నీళ్లు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదాన్నారు.జిల్లా మాజీ మంత్రికి లెటర్ ప్యాడ్ లేదని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో చేరడని ఆరోపించారు.పసుపు రైతులను ఆదుకునేందుకు మీ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్న అని ప్రశ్నించారు. రైతు సమస్యలతో రాజకీయ లబ్ది పొందేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇవ్వాల్సివస్తుందని కాంట్రాక్టర్లు భయపడుతున్నారన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పేరును ఈశ్వరి బాయి యూనివర్సిటీ గా మారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.జిల్లాలోని 250 తాండలకు నిధులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వేదిస్తుందాన్నారు. ఎమ్మెల్సీ కవితను ఉద్దే శించి మాట్లాడుతూ నీవు ఎంపీగా పనిచేసిన కాలంలో జిల్లాకు ఒక ఫ్లై ఓవర్ తెలేదని, పసుపు బోర్డు ను కూడా సాధించలేదన్నారు. వీటిని సాధించిన ఎంపీ అరవింద్ ని అభినందించాల్సింది పోయి విమర్శించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, అంత రెడ్డి హరీష్ రెడ్డి. కిషోర్ విజయ్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలంత సుభిక్షం !!

- కాంగ్రెస్ పార్టీ అయంలోనే పేదలకు న్యాయం.
- పేదోళ్ల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం.
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- అప్పారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమిపూజ.
- సొంతింటి కల సాకారం నెరవేరుతుందంటూ లబ్ధిదారులు హర్షం వ్యక్తం.







నందిగామ, మార్చ్ 12(విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలంత సుభిక్షంగా ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ అయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పేదోళ్ల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు పైలట్ ప్రాజెక్టు కింద మంజూరైన 38 ఇళ్లలో ఐదు ఇళ్లకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మూడు నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.షాద్ నగర్ నియోజక వర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ నేతలు తమపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదవాళ్ల సొంతింటి కలను నేరవేరుస్తామని ఇదివరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే అసలైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.గత పాలకులు 10 ఏళ్లలో ఎక్కడ కూడా నిరుపేదలకు ఇండ్లు కట్టించలేదని కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు.ఏళ్ల తరబడి ఎదురుచూసిన గత ప్రభుత్వ పాలనలో తమకు ఎలాంటి లబ్ది చేకూరలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్థిక సహకారాన్ని అందజేసేందుకు ముందుకు రావడం తమ అదృష్టమని అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి,అప్పరెడ్డిగూడా మాజీ ఉపసర్పంచ్ సీతారాములు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల అధ్యక్షుడు జంగా నర్సింహ యాదవ్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,నాయకులు సత్యనారాయణ గౌడ్, రవీందర్,ప్రభు,ప్రభాకర్,కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్,చిందం నర్సింహ, ప్రతాప్,అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిప్లాన్ పరిశ్రమను ఇక్కడి నుంచి తొలగించండి !!

- సిప్లాన్ డ్రాగ్(మైత్రి)పరిశ్రమపై గిరిజన వాసులు ఎంపీడీవో,ఎంపీవో లకు వినతిపత్రం అందజేత
- సిప్లాన్ పరిశ్రమను సందర్శించిన అధికారులు
- ప్రజలకు హాని కలిగిస్తే వేటు తప్పదని హెచ్చరిక





నందిగామ:మార్చ్ 12(విజన్ ఆంధ్ర): సిప్లాన్ డ్రాగ్(మైత్రి) పరిశ్రమను ఇక్కడి నుంచి తొలగించండి అంటూ నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్ట తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తాండ గిరిజన రైతులు బుధవారం స్థానిక ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్ లకు వినతిపత్రం అందజేశారు.ప్రజల,జంతువుల,పశుపక్షాదుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ పరిశ్రమను ఇక్కడినుండి తరలించాలని అధికారులను మొరపెట్టుకున్నారు.వెంటనే స్పందించిన అధికారులు సిప్లాన్ పరిశ్రమను సందర్శించి అక్కడి పరిస్థితులపై పరిశ్రమ ఇంచార్జ్ మల్లారెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో కాలుష్య నియంత్రణ పరికరాలను విధిగా అమర్చి, చర్యలను పాటించాలని,ప్రజలకు హాని కలిగించే చర్యలకు ఉపక్రమిస్తే వేటు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్,గిరిజన రైతులు ఆనంద్ నాయక్,గణేష్ నాయక్ ల తోపాటు పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాలను పర్యటించిన వరంగల్ వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 12 ( విజన్ ఆంధ్ర ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ ఆరోగ్య ఉప కేంద్రం ధర్మారం మరియు ఆరోగ్య ఉప కేంద్రం మహేశ్వరం అంగన్వాడి సెంటర్ లలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు.

సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. అంగన్వాడి సెంటర్లో పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలించి అంగన్వాడి సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగినది సఖి సెంటర్ నుంచి వచ్చేసిన సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం సఖి సెంట్రల్ సేవల గురించి తెలియజేయడం జరిగినది అనంతరం సఖీ సెంటర్ చేస్తున్న సేవల క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్,డెమో అనిల్ కుమార్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# హెూలీ పండగను శాస్త్రబద్ధంగా జరుపుకోవాలి !!

### - చేగూరు హిందూ దేవాలయాల కమిటీ సభ్యులు



నందిగామ:మార్చ్ 12(విజన్ ఆంధ్ర): హిందు బంధువులందరు హెూలీ పండగ శాస్త్రబద్ధంగా జరుపుకోవాలని కామ దహనంలో టైర్లు చెత్తాచెదారాలు పాడైన వస్తువులు వేయకూడదని, హెూలీని ధర్మ శాస్త్రానుసారంగా ఆచరించాలని చేగూరు హిందూ దేవాలయాల కమిటీ సభ్యులు కోరుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూలీ పండుగ అనగా దుష్ట ప్రవృత్తిని మరియు చెడు ఆలోచనలను నాశనము చేసి సత్ ప్రవృత్తి మార్గమును చూపించే ఉత్సవమని,హెూలీ పండుగ రోజున సమిదలు (కర్రలను) అగ్నిలో సమర్పించడము వెనుక వాతావరణని శుద్ధిపరిచే వైశిష్ట్యమున్నదన్నారు. శాస్త్రబద్ధంగా కామ దహనము ఒక యజ్ఞం వలె అగ్నిదేవుడికి ఆముదం కర్రలను లేదా యజ్ఞము చేయుట కొరకు ఉపయోగించే సమిధలను, ఆవు పిడకలు నెయ్యి ఇలాంటి వాటితో చేయడం మంచిదన్నారు. ఇలా చేయడం వలన వాయు కాలుష్యాన్ని నివారించిన వాళ్ళం అవుతామని,ప్రకృతిలో సాత్విక తేజస్సు పెరుగుతుందన్నారు. అదేవిధంగా హెూలీ రోజున గుడ్లను కొట్టుకోవడం,కందెన రాసుకోవడం, కలుషితమైన రంగులను ఉపయోగించడం వీటన్నిటి ద్వారా శరీరానికి అలర్జీ లాంటి రోగాలు రావడం అనుకూలత కలిగి ఉంటుందన్నారు.వీటి కారణంగా హెూలీ అంటే ఎవరు ఇంటి నుంచి బయటకు రాకుండగా తలుపులేసుకుని కూర్చుంటున్నరని తెలిపారు.హెూలీ అంటే శాస్త్రబద్ధంగా పువ్వులతో తయారైన రసము మరియు పసుపు నీళ్లు ఆవు పేడతో కలిపిన నీళ్లు మోదుగ పూల రసము గులాబీ పూల రసము ఇలా ఎన్నో రకాలైన శాస్త్రీయమైన కలర్లను తయారు చేసుకొని అలాంటి వాటితో హెూలీ ఆడడం వల్ల మన గ్రామంలో మన సమాజంలో మనకు మంచి దైవీ గుణాలు సాత్వికమైన వాతావరణము ఏర్పడుతుంది.కనుక అందరం కలిసికట్టుగా ఆనందోత్సవాలతో పండగ జరుపుకోవచ్చన్నారు.కాబట్టి వికృత చేష్టలను ఆపి శాస్త్రబద్ధంగా ధర్మబద్ధంగా హెూలీని జరుపుకొని మనం మన మిత్రులం అందరం కలిసి జరుపుకుందామని చేగూర్ గ్రామ హిందూ దేవాలయ కమిటీ అధ్యక్షులు జంపుల చెంద్రమౌళి,గౌరవ అధ్యక్షులు ఎర్రోళ్ల జంగయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఠాకూర్ రఘు వీర్ సింగ్, సభ్యులు బుగ్గష్,సోలిపేట శేఖర్, అన్నారం రాజు వడ్ల శేఖర్,డాక్టర్ సాగర్,నవీన్,అరుణ్ తదితరులు వేడుకుంటున్నారు.

# అధికార పార్టీ రబ్బర్ స్టాంపుగా మారిన
# ఫీర్జాదిగూడ కమిషనర్...!!






- అక్రమార్కులకు కొమ్ము కాసినందుకే అవార్డులా...?
- ప్రాణం పోయిన మారని పీర్జాదిగూడ మున్సిపల్ అధికారుల తీరు.....
- శవాలపై బేరసారాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు...
- కార్పోరేషన్ లో విచ్చల విడిగా అక్రమ సెలార్లు.... బహుళ అంతస్థుల నిర్మాణాలు...!!
- ఉత్తమ అధికారి పాలనకు నిదర్శనం అక్రమాలే.....

**"ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మాత్రం మారుతాలేదు.కార్పోరేషన్ లో విచ్చల విడిగా అక్రమ సెలార్లు.... బహుళ అంతస్థుల నిర్మాణాలే అధికార పార్టీ రబ్బర్ స్టాంపుగా ఫీర్జాదిగూడ కమిషనర్ మారాడు అనటానికి నిదర్శనం. అనుమతి లేని నిర్మాణ సమయంలో ఓ వ్యక్తి ప్రాణం పోయిన అధికార పార్టీ నాయకులు చెప్పారని నిర్మాణాన్ని పూర్తి చేయటంతో టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటంపై శవాలపై పెలాలు ఎరుకున్నట్లుందని పలు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.ఎలాంటి నిబంధనలు పాటించకుండా అక్రమ సెల్లార్ తవ్వడంతో కూలి ప్రక్కన్న ఉన్న అపార్ట్మెంట్ ప్రహరి కూలడంతో స్వయంగా కమిషనర్ పరిశీలించి ఎట్టి పరిస్థితులలో సెల్లార్ ను అపివేయిస్తామని మీడియాతో మాట్లాడి శరవేగంగా పనులు చేయిస్తున్నందులకు ఉత్తమ అధికారి పాలనకు నిదర్శనాలు.....!"**








మేడిపల్లి,మార్చి11(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లోని మేడిపల్లి వరంగల్ జాతీయ రహదారిలో రాఘవేంద్ర హోటల్ ప్రక్కన్న అనుమతి లేకుండా ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా సెల్లార్ నిర్మాణం జరుగుచుండగా ప్రక్కనే ఉన్న అపార్ట్మెంట్ ప్రహరి గోడ కూలిపోయింది.అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగపోవడటంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు.

హూటహూటిన అక్కడికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ అనుమతులు లేవని నోటిన్ లు ఇచ్చి వెంటనే అపి వేయించారు.ఎట్టి పరిస్థితులలో సెల్లార్ ను నిర్మాణం జరగనివ్వని చేప్పటంతో ప్రజలు కమిషనర్ ను ప్రశమసించారు.కానీ అధికార పార్టీ నాయకులకు తలోగ్గి శరవేగంగా పనులు చేయిస్తుండటంతో కమిషనర్ పై ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జనవరి నెలలో 20వ డివిజన్ బండి గార్డెన్ ప్రక్కన్న నిర్మాణంలో ఉన్న వాణిజ్య సముదాయం (షేటర్స్)లో సెంట్రింగ్ తీస్తుండగా పై కప్పు కుప్పకూలీ అక్కడ పనిలో ఉన్న కార్మికులపై పడడంతో ఒక కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు.అయినా గతం కంటే ఎక్కువ విస్తీర్ణం లో అక్రమ నిర్మాణం పునః ప్రారంభించి పూర్తి చేశారు.తను రోజు వారి కార్యక్రమాలు నిర్వహించే మున్సిపల్ కార్యాలయం ముందే ముడుపులు తీసుకొని దర్జా నిర్మాణం చేస్తే పట్టించుకొనందుకు కమిషనర్ కు అవార్డు వచ్చాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

శవాలపై బేరసారాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు...

కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ కనుసైగల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కట్టడి చేయవలసిన అధికారులు ఆమ్యామ్యాలకు దాసోహమై అక్రమార్కులకు సహకరించడంతో ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని20వ డివిజన్ బండి గార్డెన్ ప్రక్కన్న నిర్మాణంలో ఉన్న వాణిజ్య సముదాయం (షేటర్స్)లో బాహటంగానే ప్రజలు విమర్శలు గుపిస్తున్నారు.దీంతో కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడనుకుంటున్నారు.దీనికి నైతిక బాధ్యత వహించవలసిన కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు అధికార పార్టీ నాయకులతో కలిసి అక్రమాలను పూర్తి చేయిస్తున్నారని విమర్శలు వెలు వెత్తుతున్నాయి.

ఉత్తమ అధికారి పాలనకు నిదర్శనాలు.....

-కార్పోరేషన్ లో అక్రమ సెల్లార్లు,షేడ్లు,రోడ్లను అక్రమించి నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకొకపోవడం......

– మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది అధికార పార్టీ నాయకులతో ఫోటోలకు ఫోజులిస్తూ కటౌట్లు పెట్టడం,వాటిపై కమిషనర్ దృష్టికి వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకొకపోవడం......

– శానిటేషన్ విభాగంలో పనిచేస్తూ ట్రాక్టర్ ట్రాలీని అమ్మివేసి బహిరంగం కావడంతో అదే స్థానంలో వేరే ట్రాలీని తీసువచ్చిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి పదోన్నతితో అందలం ఎక్కించడం...మచ్చుకు కొన్ని మాత్రమే

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి: ముడి మార్టిన్

కార్పోరేషన్ లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళిన ముడుపులు తీసుకొని వారికే వంతపాడుతున్నాడు.ఉన్నతాధికారులు ఫీర్జాదిగూడపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుంటాం:సత్యనారాయణ,ప్రత్యేక అధికారి ఫీర్జాజిగూడ కార్పోరేషన్ కార్పోరేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు,సెల్లార్ లపై చర్యలు తీసుకుంటాం.



## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన బానోత్ వెంకన్న



ములుగు మార్చి 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించినట్లు భానోత్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులుగా, కుదురుపాక రాజేష్, బానోత్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా, జానుపట్ల జయరాజ్, కంచర్ల రాజు, కన్వీనర్ గా తిప్పనపల్లి రాజు, కో కన్వీనర్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీగా, కనకం సంజీవ, జిల్లా లీగల్ టీం అడ్వైజర్, అడ్వకేట్, కన్నోజు సునీల్ కుమార్, లను నియమించినట్టు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న మాట్లాడుతూ మానవహక్కుల పరిరక్షణ కోసం బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేసి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక కాబడ్డ జిల్లా కమిటీ సభ్యులకు తెలిపారు.

## భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు

### సభలో చర్చ..ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్

న్యూఢిల్లీ,మార్చి12 : భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి 'సంతృప్తికర సమాధానం రాకపోవడంతో' వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని కాంగ్రెస్ సభ్యులు జాతీయ భద్రతపై నినాదాలు చేసి, సభ మధ్యంలోకి దూసుకుపోయారు. వారు డిఎంకె సభ్యులతో పాటు ఆతరువాత వాకౌట్ చేశారు.

## అన్నదాన సత్రం కూల్చడం అన్యాయం: లోకేశ్

అమరావతి,మార్చి12 : బద్వేలు నియోజకవర్గంలో అన్నదాన సత్రాన్ని కూల్చడం బాధాకరమని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాశీనాయన అన్నదాన సత్రం కూల్చివేతపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. అటవీ నిబంధనల పేరిట కూల్చడం సరికాదన్నారు. భక్తుల మనోభావాలు గౌరవించి.. కూల్చకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సొంత నిధులతో అదే స్థలంలో అన్నదాన సత్రం పునర్నిర్మిస్తామని లోకేశ్ చెప్పారు

## జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో ఉన్నత స్థాయి సమావేశం

### - టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా హామీ





అందోల్ /సంగారెడ్డి మార్చ్ 12(విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో జర్నలిస్టులకు,వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య,ఆరోగ్య & టెక్నాలజీ శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా హామీ ఇచ్చారు.బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది.అంతేకాకుండా మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు,వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు.దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు,రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి,ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## గ్రామాలలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలి

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి**
**మండల స్థాయి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ములుగు మార్చి 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం :వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చోరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు

### అది బిజెపి విద్యావిధానం అని స్టాలిన్ విమర్శలు

చెన్నై,మార్చి12 : జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే– భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్‌ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్‌ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని విద్యా వృద్ధిని సమూలంగా నాశనం చేస్తుంది. సామాజిక న్యాయం అందించే రిజర్వేషన్లను ఎన్‌ఈపీ అంగీకరించదు' అని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న స్టాలిన్ ఆరోపించారు. 'ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తుంది. 3, 5 తరగతులకు పబ్లిక్ బోర్డు పరీక్షలు నిర్వహించి.. విద్యార్థుల వడపోతకు భాజపా ప్రయత్నిస్తోంది. వృత్తి విద్యా పేరుతో కుల విద్యను ప్రవేశపెడుతోంది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా.. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీ లేవనెత్తారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే తీరుపై కేంద్రం మండిపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోందని.. భాషా పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. మరోవైపు, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన అంశంపై కూడా ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని.. పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో మంత్రికి స్వల్ప గాయాలు

### అలాగే విజయవాడ బయలుదేరిన మంత్రి

న్యూఢిల్లీ,మార్చి12 : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గాయపడ్డారు. రెండు కార్లు ఢీకొని తృటిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. షెడ్యూల్ ప్రకారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ బుధవారం సాయంత్రం విజయవాడ రావాల్సి ఉంది.

ఈ మేరకు పార్లమెంట్ భవనం దగ్గరలోని విజయ్ చౌక్ నుంచి ఎయిర్‌పోర్టుకు ఆయన కారులో బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో ఓ వాహనాన్ని తప్పించబోయిన కేంద్రమంత్రి డ్రైవర్.. సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో ఎదురుగా వస్తున్న మరో కారును శ్రీనివాసవర్మ వాహనం ఢీకొట్టింది.

సడెన్ బ్రేక్ వేయడంతో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తల, కాలుకు స్వల్పగాయాలు అయ్యాయి. డ్రైవర్‌కు మాత్రం ఎలాంటి గాయాలూ కాలేదు. ఈ ప్రమాదంతో కాసేపు ఆందోళనకు గురైన కేంద్రమంత్రి అనంతరం తేరుకుని అదే కారులో విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం 05:30 గంటల సమయానికి విమానం ఎక్కి విజయవాడ బయలుదేరారు.

విజయవాడలో గురువారం జరిగే ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొననున్నారు. మరోవైపు శ్రీనివాసవర్మకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బీజేపీ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి మార్చి 12 విజన్ ఆంధ్ర : అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో భాగంగా చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆర్.పి ( రిసోర్స్ పర్సన్స్) లకు డ్రెస్ కోడ్ (ఏకరూప) దుస్తులను డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని RP లకు డ్రెస్ కోడ్ లు అందచేసి ,కేక్ కట్ చేసి, అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సంధర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని, మహిళ సోదరీమణులందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని మహిళ లు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని,ఆర్థిక స్వాలంబన పొందాలని,పురుషులతో సమానంగా పోటీ పడలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. 'స్త్రీ' లేకపోతే జననం లేదు!

'స్త్రీ' లేకపోతే గమనం లేదు!

' స్త్రీ' లేకపోతే సృష్టిలో జీవం లేదు!

'స్త్రీ 'లేకపోతే అసలు సృష్టి లేదు!

సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అదేవిధంగా

తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలు తెలియచేసారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు.. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్లి అయ్యి మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అమ్మ వలె, అన్న వలె, మేనమామ వలె అండగా ప్రభుత్వం నిలుస్తుంది అని మహిళలు అన్ని రంగాలలో నిలవాలని, మహిళ సాధికారికత సాదించాలని, మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు అని, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాలు తాకేలా ఘనంగా నిర్వహించుకోవలని ,మహిళ లోకం కు మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 12,(విజన్ ఆంధ్ర): ప్రాధాన్యత రంగాలైన అగ్రికల్చర్,ఎంఎస్ ఎం ఈ లకు త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డీ సీ సీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు.సమావేశంలో కన్వీనర్,లీడ్ బ్యాంకు మేనేజర్ వార్షిక ప్రణాళిక 2024-25 డిసెంబర్ తో ముగిసిన త్రైమాసానికి 1984.54 కోట్ల తో త్రైమాసిక వృద్ధి అని,వార్షిక ప్రణాళికలో 60.62 శాతం అలాగే ఎస్ ఎం ఈ సెగ్మెంట్ కు సంబంధించి 123.06 కోట్లతో 48.80 శాతం ప్రగతి అని తెలిపారు. ప్రాధాన్యత రంగానికి 1678.14 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.ఈ సమావేశంలో ఎస్ ఎల్ బి సి ఏజీఎం శ్రీహరి,ప్రకాష్, ఆర్.బి.ఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ డీ డీ ఎం షణ్ముఖ చారి,ఎస్ బి ఐ ఏజీఎం అనిల్ కుమార్ తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పలు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నాబార్డు వారిచే పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 2025-26 గాను 3,833.47 కోట్ల రుణ లక్ష్యంతో రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ మొత్తం 2024-25 సంవత్సరం కంటే 25.23 శాతం అధికం కాగా, వ్యవ సాయ రంగానికి 3470.93 కోట్లు,ఎం ఎస్ ఎం ఈ రంగానికి రూ.310.30 కోట్ల లక్ష్యాన్ని నిర్ధారించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యంగ్వార్,ట్రైని కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్ళు విమర్శలు చేస్తున్నారు

## -కేంద్ర మంత్రులు ఇద్దరు ఒక్క పైసా అయినా తెచ్చారా?

## -బిఆర్ఎస్,బిజెపిలపై నిప్పులు చేరిగిన కడియం శ్రీహరి



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు, వేల కోట్లు సంపాదించిన వాళ్లు అధికారం కోల్పోయే సరికి ఏమి చేయాలో తెలియక కాంగ్రెస్ పార్టీ పై నిత్యం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన బిఆర్ఎస్, బిజెపిలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అక్కసుతో హరీష్ రావు, కేటిఆర్,కవితలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడింది ఆ ముగ్గురే... ఇప్పుడు అధికారం లేకున్నా మాట్లాడేది ఆ ముగ్గురేనని కడియం ఈ సందర్బంగా బిఆర్ఎస్ నాయకులపై వ్యంగ్యాస్త్రాలు కురిపించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వారు పెద్ద ఎత్తున తప్పుడు ప్రచారం చేస్తున్నారని,దాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించింది లేదని విమర్శించారు. కనీసం రాష్ట్రానికి ఒక విశ్వవిద్యాలయం గానీ,ఒక జాతీయ స్థాయి ప్రాజెక్టును గానీ కేంద్రం ఇవ్వలేదని కడియం అన్నారు. మన రాష్ట్రం నుండి కేంద్రంలో ఉన్న మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఇద్దరు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడానికే ఉన్నారు తప్ప పైసా తెచ్చింది లేదని, వారు దమ్ములు కాదా? అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నుండి జనాభా ప్రాతిపదికన వచ్చే నిధులు తప్ప ప్రత్యేకంగా ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు వేలకోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తుందని, యూపీ, బీహార్ రాష్ట్రాలకు కోట్లాది నిధులు కేంద్రం మంజూరు చేస్తుందిని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన కేంద్ర మంత్రులు ఇద్దరు రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై ఎందుకు దృష్టి సారించడం లేదని అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రూ. 21 వేల కోట్లు పంట రుణాలు మాఫీ చేసిందని అన్నారు. అంతే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నా యని కడియం చెప్పారు. చేసిందే ప్రజలకు చెపుదాం, వాస్తవాలు ప్రజల ముందుంచి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు మరింతగ కృషి చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. పార్టీని నమ్ముకుని ఉన్న వాళ్లకు మంచి అవకాశాలు వస్తాయని,ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు విజయశాంతి, అద్దంకి దయాకర్,శంకర్ నాయక్ లే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని, మీకు నేను అండగా ఉంటానని అన్నారు. ఈ నెల 16న స్టేషన్ ఘన్ పూర్ లో చేపట్టే రూ. 800 కోట్ల పనుల అభివృద్ధి పనుల శంకు స్థాపనకు ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,ఆ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీశ్ రెడ్డి,మేకల వరలక్ష్మి నరేందర్,బోనసి క్రాంతి,ఎండీ.బాషు మియా,కావటి భాస్కర్,నామాల బుచ్చయ్య, లింగాజీ,బొల్లం అజయ్,తోటకూరి రమేష్,మంద రమేష్,షబ్బీర్ తదితరుల తో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



ఖమ్మం, మార్చి 12 (విజన్ ఆంధ్ర ) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన లెక్చరర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ప్రభుత్వాలు అందించే దానికోసం కృషి చేయడం లేదని తెలియజేశారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ విద్యా రంగ బలోపేతం కోసం పోరాటాలే మార్గమని వారు ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని వారు ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పారు దానిని అమలు చేయాలని అట్లాగే 15% నిధులతో విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావని 30% నిధులను కేటాయించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నిధులను పెంచాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సంక్షేమహాస్టలకు సొంతభహనాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని,యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి ఇంటిగ్రేటెడ్ కోర్సులను ప్రవేశపెట్టాలని,ముఖ్యంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ బలోపేతం కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా తీసుకునేటువంటి కార్యచరణలో పాల్గొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు తెలియజేశారు.

# మోసాలకు పాల్పడుతున్న బ్యాంక్..!

**నోటీసులు ఇవ్వకుండానే వేలం వేయడానికి సిద్ధపడిన హెచ్. డి.ఎఫ్. సి. బ్యాంక్**

**సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న హెచ్. డి. ఎఫ్ సి.బ్యాంక్**

**హెచ్. డి. ఎఫ్. సి. బ్యాంకు పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు దారుడు డిమాండ్ చేస్తున్నారు..?**


**గోల్డ్ లోను తీసుకునే కథదార్లను ఇబ్బందులకు గురిచేస్తున్న హెచ్. డి ఎఫ్. సి.బ్యాంక్**






కాప్రా/కీసర,మార్చి 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ )నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఖాతాదారులను ఇబ్బంది పెడుతూ, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వేలంపాటకు సిద్ధమైన హెచ్డిఎఫ్సి బ్యాంకు నిర్వాహకులు. వివరాల్లోకి వెళితే గంగి కృష్ణ అనే ఖతాతదారుడు గోల్డ్ లోను 4,54,000 తీసుకోగా, వడ్డీ చెల్లింపు తనకు ఎప్పుడు వచ్చినా అతని బంగారం వడ్డీతో సహా కట్టి విడిపించుకుంటానని చెప్పి గోల్డ్ రుణాన్ని పొందడం జరిగిందని తెలిపారు. హెచ్డిఎఫ్సి బ్యాంకు కాలవ్యవధి ఏడు నెలల తర్వాత సదరు రుణము పొందిన వ్యక్తికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నమస్తే తెలంగాణ దినపత్రికకు బంగారంను వేలం వేయుటకు ప్రకటన ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 12వ. 2025 నాడు పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగిందని, వేలం పాట వేయుటకు ముందు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా వేలంపాట కోసం పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కాల వ్యవధి ఏడూ నెలలు ఉండగా ఒకటవ నెల నుంచి మొదలుకొని ఏడో నెల వరకు నెలలో రెండు నుంచి పాలుమార్లు ఫోన్ చేసి మానసికంగా ఆర్థికంగా ఇబ్బంది పెట్టడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల రెండు నుంచి మూడుసార్లు ఫోన్ చేసే బ్యాంకు ఉద్యోగులు వేలంపాటకు వెళ్లే ముందు నోటీసులు ఇచ్చే పద్ధతి మార్చారని, సదరు ఫిర్యాదుదారుడు నోటీసుల కోసం బ్యాంకు ఉద్యోగులను వివరణ అడగగా పంపించాము, ఇచ్చామని బుకాయించారని ఆయన అన్నారు. రుణము పొందిన వ్యక్తి రుణము కట్టుటకు బంగారం రుణం ఇచ్చిన అకౌంటు నెంబర్ అడగగా రుణానికి అకౌంట్ నెంబరు ఉండదని తెలపడం జరిగిందని తెలిపారు. రుణము కడతానని అడగగా నగదు కట్టుకోలేమని, అంతా బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్ చేస్తేనే మేము కట్టుకుంటామని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల పై ఆర్థిక భారాలు మోపుతు దేశంలోనే నెంబర్ వన్ బ్యాంకు మాది అని గొప్పలు చెప్పుకుంటూ సామాన్య, మధ్య తరగతి, పేదల ప్రజల రక్త మాంసాలతోటి వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ బ్యాంకులపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వేడుకున్నారు. ఇలాంటి ఇబ్బందులు పెట్టె హెచ్డ. డి .ఎఫ్.సి.బ్యాంకుపై ఆర్బిఐ చర్యలు ఏ మెరకు తీసుకుంటారో వేచి చూడాల్సిన అవసరం ఉందని ఫిర్యాదుదారుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కోరారు.

# ఆరోగ్య పథకం అమలు చేసేందుకు త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తాం : మంత్రి దామోదర్.!




కాప్రా/కీసర, మార్చి 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు.బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీ.యూ.డబ్ల్యూ.జే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీ.యూ.డబ్ల్యూ.జే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# 61+వీఆర్ఏ వారసుల అక్రమ అరెస్టులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 12,(విజన్ ఆంధ్ర): దామరగిద్ద మండలంలోని గ్రామాల 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులను బుధువారం ఉదయం నాలుగు గంటలకు అక్రమ అరెస్టులు చేయడం జరిగింది.చలో అసెంబ్లీ ప్రోగ్రాం కార్యచరణ రాష్ట్ర కమిటీ నుండి ఏ కార్యాచరణ ప్రకటించలేదు ఒక వ్యక్తి తన సొంత స్వలాభానికి పాల్పడి ఒక మెసేజ్ ఫార్వర్డ్ చేయడంతో వాళ్లను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.అయితే దామరగిద్ద మండల వీఆర్ఏ వారసులో అచలానందం మాట్లాడుతూ.. మాకు ఎలాంటి సంబంధం లేని ఒక వ్యక్తి కార్యచరణ ప్రకటించాడు దానికి రాష్ట్ర కార్యమిటి ఏ నిర్ణయం తీసుకోలేదు అయినా అరెస్టులు చేయడం జరిగింది. అరెస్టు అయిన వారిలో అచలానందం,గుండు రాజు, నవీన్,బసంత్,భీమప్ప, బీములు,ప్రశాంత్ ఉన్నారు.

# పెరపల్ల గ్రామ గజ్జలమ్మదేవి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

## రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సత్కరించిన దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులు,యువకులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి 12,(విజన్ ఆంధ్ర): నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామంలోని శ్రీ గజ్జలమ్మదేవి దేవాలయంలో జాతరకు బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, యువకులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను మాజీ సర్పంచులు,గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు శాలువలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంత్,రుద్రారెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, గోపాల్ గౌడ్,ఎం.సంతోష్, కె.లక్ష్మణ్,చామకూర నగేష్, కృష్ణ, అనిల్,గ్రామ పెద్దలు రవిగౌడ్, ఓబన్న,శంకర్, వెంకటప్ప,మోహన్,వీరన్న గౌడ్,నర్సింహులు, రాఘవరెడ్డి, శివాజీ కమిటీ సభ్యులు సాయికుమార్, ఆంజనేయులు,రాజు,గోపి, భీమేష్,కావేష్,అధిక సంఖ్యలో యువకులు, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యం పై సర్కార్ ప్రత్యేక దృష్టి

-పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్, 12 మార్చి 2025 (విజన్ ఆంధ్ర) :ప్రభుత్వ వైద్యం పై సర్కార్ ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో పేదల నుంచి సంతోషం వ్యక్తం అవుతుండగా, సీఎం రిలీఫ్ ఫండ్ పరిహారంతో పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం తో పాటు రోగులకు మౌలిక వసతుల కల్పన పై మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టి సారించి చక్కటి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా వైద్యులు, వైద్య సిబ్బందిలో మార్పు తెచ్చే విధంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూ ప్రక్షాళన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సుఖేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అస్గర్, జగ్గయ్యగారి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచలోహ అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



కుత్బుల్లాపూర్, మార్చ్ 12 (విజన్ ఆంధ్ర) 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో బుధవారం పంచలోహ అయ్యప్పస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ చింతన తోటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. అయ్యప్ప స్వామి కృప కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, చంద్ర మౌళి, శ్రీకాంత్, బాలరాజు, నారాయణ, రాములు గౌడ్, నరేందర్ రెడ్డి, కొటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్, సాయిలు, కృష్ణ రావు, మాధవ రెడ్డి, సుధాకర్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకుడు కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



చేవెళ్ల,మార్చి 12 (విజన్ ఆంధ్ర):భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు సీనియర్ న్యాయవాది గౌండ్ల కావ్యకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు బుధవారం చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి కృష్ణగౌడ్ ను శాలువాతో సత్కరించి, పూలగుచ్చం అందజేసి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. మంచి నడవడిక, సమర్థ నాయకత్వంతో ముందుకెళ్లాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు కుంచం శ్రీనివాస్, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అడేడ్ల శ్రీనివాస్, సామ మాణిక్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బర్ల కృష్ణ యాదవ్, దేవుని శర్వలింగం, పెద్దోళ్ల కృష్ణ, ఉమాశంకర్ రెడ్డి, ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్, ఎదిరే శ్రీశైలం, కందవాడ శ్రీను, ప్రభాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

తాడ్వాయి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇటీవల అనారోగ్యానికి గురైన వారు, ప్రమాదంలో గాయపడిన వారు, మరణించిన వారి కుటుంబాలను ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు పరామర్శించారు. బాధితులను వ్యక్తిగతంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే, మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ఇనుపరాతి గుట్ట భూముల పై అధికారులతో కలెక్టర్ సమీక్ష



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 12 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం దేవునూరు గ్రామాల్లో విస్తరించి ఉన్న ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్ అధికారులు గుర్తించిన వ్యవసాయ పట్టాభూముల పై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ల్యాండ్ సర్వే విభాగం ఏడి శ్రీనివాసులు, ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం, అటవీ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల సర్వే, సంబంధిత రైతుల గుర్తింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పలు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఉండి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని వారి భూములను కూడా అటవీ శాఖ తమ ఆధీనంలోకి తీసుకోగా వాటిని తిరిగి గుర్తించి ఆ పట్టా భూములను రైతులకు స్వాధీన పరచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు చెందిన 45 ఎకరాల వ్యవసాయ భూమిని వారి ఆధీనంలోనే ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, వేలేరు తహసీల్దార్ కోమి, అటవీ, సర్వే, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభ లో పాల్గొన్న కమాన్ పూర్ వాసి



కమాన్ పూర్ మార్చి 12 కమాన్ పూర్ క్రాస్ రోడ్ కు చెందిన ముకుంద రాజయ్య శ్రీ సనాతన వేదాంత ధ్యాన సభలో పాల్గొన్నారు. శ్రీ పూజ పాద పరిపూర్ణానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో జరిగిన 99వ శ్రీ సనాతన వేదాంత ధ్యాన సభ ముంబైలోని వర్లి లో జరిగిన ఈ సభకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన భక్తాంజనేయ స్వామి దేవాలయపు భక్తుడు ముకుంద రాజయ్య పాల్గొన్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు..

## మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో , మార్చి 12 (విజన్ ఆంధ్ర)ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారుబుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు.ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం,



ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారుప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో లిఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు.కార్యక్రమంలో లిరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,లి డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో లిఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూలి గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో లిఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్


ఖమ్మం, మార్చి -12 (విజన్ ఆంధ్ర)మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్



తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.

## పర్యాటకం.. ఐదవ స్థానంలో తెలంగాణ

హైదరాబాద్, మార్చి 12: పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసిన 2024కు సంబంధించిన వార్షిక నివేదిక గణాంకాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి.దేశీయ టూరిస్టులు, విదేశీ పర్యాటకలకు సంబంధించిన వార్షిక నివేదికతో పాటు డిసెంబర్ నెల గణాంకాలను ఈ నివేదిక వేర్వేరుగా వెల్లడించింది. దేశీయ, విదేశీ టూరిస్టులను ఆకర్షించడంలో మెరుగైన ప్రదర్శనను కనబర్చింది. 2024 21,01,020 మంది దేశీయ టూరిస్టులను ఆకర్షించి దేశంలో టాప్‌బె నిలిచింది.23.92 శాతంతో ఢిల్లీ మొదటి స్థానంలో, 20.04 శాతంతో మహారాష్ట్ర రెండోస్థానంలో 7.43 శాతంతో కేరళ మూడోస్థానంలో, 6.99 శాతంలో తమిళనాడు నాలుగో స్థానంలో ఉండగా.. తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. 2024 జనవరి- డిసెంబర్ మధ్య కాలంలో దేశంలో దేశీయ టూరిస్టులు 3,02,30,507 మంది



పర్యటించారు.వీరిలో 6.95 శాతం మంది తెలంగాణలో పర్యటించారు. 2023లో 2,78,77,640 మంది పర్యాటకులను ఆకర్షించగా.. ఇందులో రాష్ట్రానికి వచ్చిన వారు 6.7 శాతం మంది అని కేంద్రం వెల్లడించింది. గతేడాది తెలంగాణలో పర్యటించిన పర్యాటకుల్లో పురుషులు 65.83 శాతం కాగా.. మహిళలు 34.17 శాతం ఉన్నట్లు పేర్కొంది.

## భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



కుత్బుల్లాపూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర)బీ భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులను కోరిన మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. బుధవారం ఆయన 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని లక్ష్మీ గంగ ఎంక్లేవ్ వాసుల వినతి మేరకు కాలనీలో పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు అక్కడ గత కొంతకాలంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం భరత్ సింహారెడ్డి సంబంధిత వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కె.హరిదాస్, కె.సతీష్, కె.కృష్ణ, కె.శ్రీనివాస్, రమణా రెడ్డి, వేణుగోపాల్, ఏ.వి.ఎన్ రెడ్డి, ఉస్సేన్, వెంకట్, రోసెన్, రాయిడు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో ఎంఈఓ దంపతులు

గజ్వేల్ నియోజకవర్గం, 12 మార్చి 2025 (విజన్ ఆంధ్ర) :భద్రాచల సీతారాముల కళ్యాణానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో బుధవారం గజ్వేల్ ఎంఈఓ యెలగందుల కృష్ణ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్తసమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎంఈఓ యెలగందుల కృష్ణ మాట్లాడుతూ మా చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ఈ సందర్భంగా కృష్ణదంపతులను సన్మానించిన సీతారాముల జ్ఞాపికను అందజేశారు.

# విజయవంతంగా ముగిసిన అంతర్ జిల్లాల యువ ఎక్ఛేంజ్ కార్యక్రమం



నిజామాబాద్, మార్చ్ 12:(విజన్ ఆంధ్ర)కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర మేర యువ భారత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అంతర్ జిల్లాల యువ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల ఎస్బిఐ ట్రైనింగ్ సెంటర్లో విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్ జిల్లాకు చెందిన ఎంపిక చేయబడిన 30 మంది యువతీ యువకుల బృందము ఐదు రోజులపాటు నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని చారిత్రాత్మక ప్రదేశాలు,కర్మాగారాలు ఇతర దర్శనీయ స్థలాలను సందర్శించి అక్కడి పరిస్థితులను వివరాలను అధ్యయనం చేశారు. మార్చి 8వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం మానసిక శారీరక శిక్షణ కార్యక్రమాలతో పాటు నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలోని ప్రఖ్యాత దర్శనీయ స్థలాల సందర్శన, నిజామాబాద్ నగరంలోని పలు వ్యవసాయ క్షేత్రాల సందర్శన , చివరగా వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు నాయకత్వ నేర్పు శిక్షణ కార్యక్రమాల నిర్వహణతో పూర్తయింది. బుధవారం కార్యక్రమం చివరి రోజు కావడంతో పాల్గొన్న యువతీ యువకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్, ఎస్బిఐ శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహేష్, ఇతర ప్రభుత్వ అధికారులు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవనం పై నుండి పడి మేస్త్రి మృతి

పేట్ బషీరాబాద్, మార్చ్ 12 (విజన్ ఆంధ్ర)బీ నిర్మాణ పనులు చేస్తూ భవనం పై నుండి పడి మేస్త్రి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి అమృత ప్రాజెక్ట్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం 91 ఆజాద్ చౌక్, బలోడా బజార్, సిరి యాద్ జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన భవన్ రజాక్ వయస్సు (40), కొంపల్లి లోని అమృత ప్రాజెక్ట్ లో మేస్త్రిగా పనిచేసుకుంటూ అందులోనే నివాసం ఉంటున్నాడు. కాగా 11.3.2025 మంగళవారం ఉదయం 9 గంటలకు అమృత ప్రాజెక్టులో భవనం రెండో అంతస్తు లో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో తల, ముక్కుకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు అతనిని కొంపల్లిలోని ఏఆర్కే హాస్పటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం1.30 నిమిషాలకు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనపై అమృత ప్రాజెక్టు యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలనే తన భర్త మృతి చెందాడని భార్య పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లకు శుభాకాంక్షలు

## మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్...

మేడిపల్లి,మార్చి12(విజన్ ఆంధ్ర) : జాతీయ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు గా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్,గడ్డం ఇందుజా రెడ్డికి నియామక పత్రాన్ని అందించారు.ఈ సంధర్భంగానియమితులైన ఇంచార్జులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్ శుభాకాంక్షలు తెలిపారు.ఎల్లవేళలా ఇంచార్జ్ లకు అందబాటులో యూత్ కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.

# జిల్లా రవాణాశాఖ కార్యాలయంపై ఏసీబీ దాడులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12( విజన్ ఆంధ్ర) జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై బుధవారం ఏసిబి అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు .ఉదయం 11.30 గంటల సమయంలో జిల్లా రవాణా కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సోదాలలో రవాణా కార్యాలయంలో ఏజెంట్ ఎండీ ఖలీల్ వద్ద రూ. 27,000/- అకౌంట్ లేని మొత్తాన్ని కనుగొని, ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అకౌంటెడ్ మొత్తం కాకుండా, అతని వద్ద (14) మోటార్ సైకిళ్ల అసలు ఆర్ సి లు, (3) ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్లు ఉన్నాయి, అవి ధృవీకరించబడ్డయని ఏసీబీ డీఎస్ శేఖర్ గౌడ్ పత్రిక ప్రకటన లో తెలిపారు.ఫైళ్ళ పరిశీలనల సమయంలో చాలా దరఖాస్తులు ఉన్నాయని, కొన్ని కోడ్లను కలిగి ఉన్నాయని అవి ధృవీకరించబడుతున్నాయని తెలిపారు. కార్యాలయంలో అనేక అవకతవకలను గుర్తించామని, ఏజెంట్లను కార్యాలయానికి అనుమతించడంతో అవసరమైన చర్యలు తీసుకున్నందుకు తప్పు చేసిన అధికారులపై ప్రభుత్వానికి నివేదిక పంపబడుతుందన్నారు.ఏమైనా పిర్యాదు లు ఉంటేఫోన్ నంబర్ 1064 (టోల్ ఫ్రీ నంబర్ )కు కాల్ చేయలాని కోరారు. ఏదైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ. టోల్ ఫ్రీ నంబర్, అంటే 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఏసీబీ తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు వాట్సాప్ (9440446106), ఫేస్బుక్ (తెలంగాణ %ూజదీ%), ఎక్స్/గతంలో ట్విట్టర్ (ఏతెలంగాణాఏసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చన్నారు. ఫిర్యాదుదారు/బాధితుడు పేరు వివరాలు రహస్యంగా ఉంచబడతాయన్నారు.

# నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు



నిజామాబాద్ మార్చ్12:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతాలను బుధవారం నుడా చైర్మన్ కేశ వేణు, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కొత్త ట్రాఫిక్ సిగ్నల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులను నుడా నుండి కేటాయిస్తానని పోలీస్ శాఖకు హామీ ఇచ్చాను.

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

## తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



విజన్ ఆంధ్ర (కల్వకుర్తి) మార్చి 12నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచి, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలను క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలను విద్యాశాఖ కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, విశ్వేశ్వర్ లతో కలిసి విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పెంచేందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తే అందుకు బాగుంటుందని, ఉపాధ్యాయుల అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అందుకు ఏ విధమైన మార్పులు చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది, అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయుల పాత్ర ఎలా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం నమ్మకం కల్పించేందుకు ఏ విధమైన మార్పులు అవసరమని, అందుకు ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం అవసరం అవుతుందనే అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిక్షయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వివిధ అంశాలపై సలహాలను అందించారు.ఇంతకుముందు రంగపూర్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బోధన పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, వంగూరు మండల విద్యాశాఖ అధికారి మురళి మనోహరచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మహిళలు రాణించాలి

## జిల్లా జడ్జి సునీత కుంచాల




నిజామాబాద్, జిల్లా ప్రతినిధి మార్చ్ 12 :( విజన్ ఆంధ్ర) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల విచ్చేయగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, అదనపు. కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, సమాజంలో సగభాగం అయిన మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ అద్భుతాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా పోటీపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్య, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని అభిలషించారు. మహిళలు తమ హక్కులను, బాధ్యతలను గుర్తెరిగి వాటిని కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే సమాజంలో సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు, వివిధ సంస్థల వారు అందిస్తున్న తోడ్పాటును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. మోసాలకు, అన్యాయాలకు గురైన సందర్భాలలో న్యాయం కోసం పోరాడాలని అన్నారు. జిల్లా స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ, మహిళా కమిషన్ మెంబర్ సూదం లక్ష్మీ, డి.యం.హెచ్.ఓ రాజశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి స్రవంతి, డాక్టర్ ప్రతిమారాజ్, రిటైర్డ్ డీడబ్ల్యూవో సరళ, సి డి పి వో లు, సూపర్ వైజర్ లు , అంగన్వాడీ టీచర్లు గ్రామీణాభివృద్ధి శాఖా ఏ పి యం లు, సి సి లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రబి సాగులో ఉన్న పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, మార్చి 12 (విజన్ ఆంధ్ర) : ఎట్టి పరిస్థితులలో సాగునీరు వృధా కాకుండా, రబి సాగులో ఉన్న పంటలన్నింటికీ నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, కుంకుడు చెట్టు తండా వద్ద ఏ ఎంఆర్పి కింది డి- 8 ,9 కాలువలను పరిశీలించారు.ఎక్కడా పంటలకు ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు సాగునీటిని నియంత్రించాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు .ఎక్కడైనా సాగునీరు వృధా అవుతున్నట్లయితే వెంటనే నియంత్రించాలని, అవసరమున్న చోట సాగునీరు క్రమబద్ధీకరిస్తూ అందించాలని చెప్పారు.కాగా డి 8,9 ద్వారా సుమారు 36 కిలోమీటర్ల పరిధి ఉండగా, 27 వ కిలోమీటర్ల వరకు సాగునీరు ఎలా వస్తున్నదో కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ఆయకట్టు చివరి భూములకు నీరు వెళుతున్న క్రమాన్ని ఆమె పరిశీలించడమే కాకుండా, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇంకా ఎన్ని రోజులకు పంట కోతకు వస్తుందని ప్రశ్నించగా? నెల రోజుల్లో కోతకొస్తుందని రైతులు తెలిపారు.అయితే రానున్న 20, 25 రోజులు సాగునీటిని క్రమబద్ధీకరిస్తూ అందించినట్లయితే రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బయట పడతారని, ఈ విషయంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు సైతం పంటకాలువలను తెంపకుండా చూడాలని, నీటిని మళ్ళించవద్దని , కాలువలకు గండ్లు కొట్టవద్దని, ఒకవేళ ఎవరైనా కాలువలకు గండ్లు కొట్టి నీరు మళ్ళించుకోవడానికి ప్రయత్నించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో రైతులు పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదన్ కుమార్, వ్యవసాయ అధికారి , ఇంజనీరింగ్ , తదితర అధికారులు ఉన్నారు.

# ప్రణయ్ హత్యా కేసు లో కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



ఖమ్మం , మార్చి 12 (విజన్ ఆంధ్ర) 2018వ సంవత్సరం నలగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన కులంకార మరణహొమం సంఘటన దళితుడైన ప్రణయ్ అగ్రవర్ణ కులానికి చెందిన అమ్మాయి అమృతను ప్రేమ వివాహం చేసుకున్నాడని అమృత తండ్రి మారుతీ రావు సుపారి ఇచ్చి సుభాష్ మరికొందరు కలిసి పథకం ప్రకారం అతికిరాతంగా ప్రణయ్ ను నరికి చంపారు . తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ప్రణయ్ హత్య కేసు నిందితులకు కోర్టు శిక్ష విధించింది . ఏ2గా ఉన్న సుభాష్ కు ఉరిశిక్ష , మిగిలిన ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ , ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది . ఈ తీర్పును మాదిగ న్యాయవాదుల కోఆర్డినేషన్ కమిటీ ఖమ్మం జిల్లా తరపున స్వాగతిస్తున్నామని తెలిపారు . ఈ హత్య తర్వాత చాలా పరువు హత్యలు జరిగాయి . వారందరికీ ఈ తీర్పు కనువిప్పు అవుతుందన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తేళ్ళూరి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు చేకూరి ముక్తేశ్వరావు , ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు , జాయింట్ సెక్రెటరీ కందుల ప్రసాద్ రావు , కోశాధికారి నార్లపాటి అరుణ్ కుమార్ , కల్చర్ కన్వీనర్ పమ్మి రవి , గౌరవ సలహాదారులు బివి రాఘవులు , బొమ్మెర రామ్మూర్తి , బొడ్డు రాములు , సభ్యులు కె యాకోబు , వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు .

# "దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై ప్రణాళిక రూపొందించాలి

## : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, మార్చి 12 (విజన్ ఆంధ్ర) : "దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు.ఈ పథకం కింద పనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ,పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో" దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్" పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షించడం జరిగింది. జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## రెండవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



కారేపల్లి,మార్చి12( విజన్ ఆంధ్ర)కారేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని,ఎస్సీలో ఉన్నటువంటి అన్ని కులాలకు సమన్యాయం జరిపి వర్గీకరణలో తేడాలు ఏమైనా ఉంటే వాటి సవరణలుచేసి వెంటనే చట్టబద్ధత కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదెర్ల నాగరాజు,నాగేంద్రబాబు, దామెర్ల నాగరాజు,ఉపేందర్,కాంపాటి రవి,సాంబ, హరి,శంకర్,బాలకృష్ణ,రామారావు,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఐటా రీజినల్ సెక్రటరీగా మహమ్మద్ ముజీబ్



ఖమ్మం, మార్చ్ 12 (విజన్ ఆంధ్ర)ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల రీజినల్ సెక్రటరీగా కేజీ సిరిపురం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మొహమ్మద్ ముజీబ్ ఎన్ని కయ్యారు. వారి నియామకం పట్ల పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు జిల్లాల్లో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సంఘ ఆశయాలను సాధించడానికి మరియు సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు .అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .

# సందీప్‌రెడ్డి షరతుల చిట్టా?





ఫౌజీ, ది రాజాసాబ్ సినిమాల షూటింగుల్లో అగ్రహీరో ప్రభాస్ బిజీగా ఉన్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రభాస్ తాను చేస్తున్న రెండు సినిమాలను ముగించే వరకూ సందీప్‌రెడ్డి సైలెంట్ గానే ఉంటారట. 'స్పిరిట్' లొకేషన్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇచ్చాక, ఇక పూర్తిగా తన ఆధీనంలోనే ఉండాలనే షరతుని ప్రభాస్ ముందుం చారట సందీప్‌రెడ్డి వంగా. ఇంకా ప్రభాస్ ముందు ఆయన ఉంచిన షరతులు ఇలా ఉన్నాయి. ' 'స్పిరిట్' పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదు. ఆ లుక్‌తో బయట కనిపించకూడదు. వారా నికి ఒకరోజో, రెండ్రోజులో కాల్షీట్లు ఇస్తే కుదరదు.. బంచ్‌గా కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి షాట్లు తీయను.. నా లొకేషన్‌లో డూప్ ప్రస్తావన రాకూడదు..' ఇవీ సందీప్‌రెడ్డి కండీషన్లు. హీరో అనేవాడు సందీప్‌రెడ్డి వంగాకి సరండర్ అయితే.. అతను ఎలాంటి అవుట్‌పుట్ ఇస్తాడో.. అర్జున్‌రెడ్డి, యానిమల్ సినిమాలు చెప్పేశాయి. అందుకే ప్రభాస్ కూడా 'సరే' అన్నారట. ప్రస్తుతం ఈ షరతుల చిట్టా ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్ దంపతులు ఇందులో విలన్లుగా నటిస్తు న్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది చివర్లోకానీ, 2027 ప్రథమార్థంలోగానీ 'స్పిరిట్' విడుదలయ్యే అవకాశం ఉంది.

# జపాన్ లో దేవర పూనకాలు





జపాన్ లో దేవర ఈనెల 28న రిలీజ్ కాబోతోంది. 22న అక్కడ ల్యాండై ఎన్టీఆర్ కూడా ప్రమోషన్ లోఎమోషన్ పెంచబోతున్నాడు. అయితే ఆ సందడి మొదలవ్వకముందే, అక్కడ అడ్వాన్స్ బుక్కింగ్స్ తో పూనకాలు మొదలయ్యాయి. జపాన్ లో ఎన్టీఆర్ కి ఎంత ఫ్యాన్స్ ఉన్నా, సినిమా కోసం హీరోలకు కటౌట్లు కట్టే కల్చర్ అక్కడ లేదు. అమెరికాలో అంటే అక్కడ సెటిలైన తెలుగోల్ల సంఖ్య భారీగా పెరగటంతో, అక్కడ తెలుగు సినిమాల వెలుగులే మారిపోయాయి. అక్కడ మన మూవీలు విడుదలైతే ఉండే హంగామానే మారిపోయింది. కాని జపాన్ లో భారతీయులు, మరీ ముఖ్యంగా తెలుగువాళ్లు మరీ తక్కువ? అయినా టిక్కెట్లు అక్కడ అంతగా బుక్ అవుతున్నాయి. అడ్వాన్స్ బుక్కింగ్ మొదలవ్వగానే జరుగుతున్న బుక్కింగ్స్ లో లెక్కలు షాకిస్తున్నాయి. బుక్ అయిన ప్రతీ 100 టిక్కెట్స్ లో 80 మంది జపనీయులే ఉంటున్నారు. 20 మందే తెలుగు వాళ్లు ఈ టిక్కెట్స్ కొంటున్నారు.. అంతగా అక్కడ ఎన్టీఆర్ కి లోకల్ ఫ్యాన్స్ పెరిగిపోయారా? జపాన్ లో దేవర పూనకాలు మొదలయ్యాయి. ఈనెల 28 న రిలీజ్ అయ్యే ఈసినవమాకోసం ఇప్పుడే అడ్వాన్స్ బుక్కింగ్స్ మొదలయ్యాయి. విచిత్రం ఏంటంటే బుక్కయ్యే ప్రతి 100 టిక్కెట్స్ లో అక్కడ సెటిలైన ఇండియన్స్ 20 మంది కొంటే, మిగతా 80 టిక్కెట్స్ లోకల్ జపనీస్ కొంటున్నారట. దీన్ని బట్టే తారక్ కి జపాన్ లో కూడా క్రేజ్ మెల్లిగా పెరుగుతోందని తెలుస్తోంది.అంతా త్రిబుల్ ఆర్ మాయే అనుకునే అవకాశం ఉంది. కాని నిజానికి తనకి యమదొంగ టైం పీరియడ్ నుంచే జపాన్ లో ఫ్యాన్ బేస్ క్రియేట్ అయ్యింది. యమదొంగ నుంచి త్రిబుల్ ఆర్ వరకు తన ప్రతీ మూవీ యూ ట్యూబ్ పుణ్యమాని అక్కడ కూడా డబ్బింగ్ రూపంలో ఎవేలబుల్ గా ఉంది. అరవింద సమేత వీరరాఘవ అయితే జపనీస్ సబ్ టైటిల్స్ వల్ల, అక్కడి జనాలకు దగ్గరైంది.సో త్రిబుల్ ఆర్ కంటేముందే ఎన్టీఆర్ కి జపాన్ లో ఫ్యాన్స్ ఉన్నారనటానికి ఇదే నిదర్శనం. అరవింద సమేత వీరరాఘవ సినిమా సెట్ కి కూడా తన జపాన్ ఫ్యాన్స్ వచ్చి సందడి చేయటం, ఫోటోలు దిగటం జరిగింది. అలాంటి తారక్ త్రిబుల్ ఆర్ తో మరింతగా గ్లోబల్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. నాటు నాటు పాటతో ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా తన జపాన్ ఫ్యాన్ బేస్ లో ఇంకా చొచ్చుకెళ్లాడు.కాబట్టే ఇప్పుడు తన దేవర మూవీ జపాన్ లో రిలీజ్ అవుతోందటే, అక్కడి లోకల్స్ ఇంట్రస్ట్ చూపించటంలో ఎలాంటి ఆశ్చర్యంలేదు. పదేళ్లుగా ఇలా తన జపాన్ ఫ్యాన్ బేస్ ని పెంచుకుంటూ, దూసుకెళుతున్నాడు కాబట్టే తారక్, పనికట్టుకుని అక్కడ ప్రమోషన్ కోసం వెళుతున్నాడు.ఈనెల 22న జపాన్ వెళ్లనున్న తను ఏకంగా 6 రోజుల్లో 8 నగరాల్లో దేవర మూవీని ప్రమోట్ చేయబోతున్నాడు. ప్రస్థుత అడ్వాన్స్ బుక్కింగ్స్ లెక్కలు చూస్తే ఈ పాటికే లక్షా ఇరవై వేల టిక్కెట్లు సేల్ అయ్యాయట. అందులో 20 వేలే ఇండియన్ సెటిలర్స్ కొంటే, మిగతా లక్షా జపాన్ లోకల్స్ కొన్నట్టు లెక్కలతో తేలుతోంది.దేవర ఏమాత్రం అక్కడ వర్కవుట్ అయినా, వార్2, డ్రాగన్ మాత్రమే కాదు, దేవర సీక్వెల్ కి కూడా అక్కడ పూనకాలు రావటం ఖాయం.



# రష్మికా మందన్నా ఆమె రికార్డునే చెరిపేస్తుందా?

రాజ్ కుమార్ రావ్-శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన స్త్రీ 2ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. స్త్రీకి సీక్వెల్ చిత్రం కావడంతో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి? కానీ అంతకు మించి రికార్డు వసూళ్లు సాధించి హారర్ చిత్రాల్లో ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద సినిమా ఏకంగా 800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది.అయితే ఇప్పుడీ సినిమా వసూళ్లనే రష్మిక మందన్నా చిత్రం థామా టార్గెట్ చేసిందనే ప్రచారం వెలుగు లోకి వస్తుంది. ఇందులో రష్మికతో పాటు ఆయుష్మాన్ ఖురానా కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా కూడా దినేష్ విజన్ హారర్ యూనివర్స్ లో భాగంగా రూపొందుతుంది. ఆదిత్య సర్పోధర్ తెరకె క్కిస్తున్నారు. ఇది కూడా మైథలాజికల్ స్క్రిప్ట్. అశ్వథామ పాత్రను బేస్ చేసుకుని తెరకెక్కిస్తున్నారు.అశ్వథామ అంటే? కల్కి 2898 లో అమితాబచ్చన్ పోషించిన సంగతి తెలిసిందే. సినిమాలో ఈ పాత్ర ఎంతో శక్తివంతమైనది. అందులో పేరుకే ప్రభాస్ హీరో తప్ప అమితాబ్ పాత్ర సినిమాలో ఎంత బలంగా ఉంటుందన్నది తెలిసిందే. అదే పాత్రను బేస్ చేసుకుని ఈ స్క్రిప్ట్ ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఆ సినిమాకి ముందుగా థామ అనే టైటిల్ కంటే? వాంపైర్స్ ఆఫ్ విజయనగర అనే టైటిల్ ను పరిశీ లించారుట

# కాశీ నేపథ్యంలో మహేశ్ సినిమా?



మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న జంగిల్ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ కథాంశాలతో వెండితెరపై మ్యాజిక్ చేస్తుంటారు రాజమౌళి. ఈ నేపథ్యంలో ఈ సినిమా కథేమిటన్నది అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రెజర్ హంట్ కథాంశమిదని గతంలో వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ కథలో కాశీ నేపథ్యం కీలకంగా ఉంటుందని తెలిసింది. భారతీయ పురాణాలతో సంబంధం కలిగిన అడ్వెంచరస్ జర్నీగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. హనుమంతుడి స్ఫూర్తితో కథానాయకుడి పాత్రను తీర్చిదిద్దారని ప్రచారం జరుగుతున్నది. కాశీ నేపథ్య సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో కాశీ పట్టణాన్ని తలపించేలా సెట్స్ నిర్మాణం జరుగుతున్నదని తెలుస్తున్నది. మైథాలజీ, హిస్టరీలతో కూడిన అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రాజమౌళి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ పర్వతపంక్తుల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలోఉంది.

# లవ్‌లోని మ్యాజికల్ మూమెంట్సే దిల్ రూబా



'నిన్ననే ఫైనల్ చూసుకున్నాం. ఔట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. స్త్రీలు గౌరవంగా ఫీలయ్యేలా సినిమా ఉంటుంది. అన్ని వర్గాలకూ నచ్చే సినిమా ఇది.' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన న్యూ ఏజ్ కమర్షియల్ మూవీ 'దిల్ రూబా'. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. విశ్వ కరుణ్ దర్శకుడు. రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ నిర్మాతలు. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం కిరణ్ అబ్బవరం విలేకరులతో ముచ్చటించారు. '2గంటల 20నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీలవ్వలేదు. ఓ మంచి సినిమా చూశామనే ఫీల్‌తో థియేటర్ నుంచి బయకు వస్తారు.' అని చెప్పారు కిరణ్ అబ్బవరం. ఇంకా మాట్లాడుతూ 'ఈ సినిమాలో కొత్తగా ఏం ఎక్స్‌పెక్ట్ చేయొద్దని చెప్పడానికే ప్రెస్‌మీట్‌లో కథను రివీల్ చేశాం. లవ్‌లోని మ్యాజికల్ మూమెంట్స్ ఎంజాయ్ చేయడానికి మాత్రమే ఈ సినిమాకు రండి. ఇప్పటిదాకా సినిమాల్లో ఎక్స్ లవర్ వల్ల గొడవలు జరగడం కామెడీగా చూపించారు. కానీ ఇందులో ఎక్స్ లవర్‌తోనూ స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు, మోరల్ సపోర్ట్ ఇవ్వొచ్చనే మంచి పాయింట్‌ని చూపించాం. ఇందులో నేను చేసిన సిద్ధు పాత్ర క్యారెక్టరైజేషన్ అందరికీ నచ్చుతుంది. సారీ, థ్యాంక్స్ అనే మాటలు ఎలా పడితే అలా వాడేయకూడదు. వాటికి ఓ విలువ అనేది ఉంది.. అనేది హీరో వెర్షన్. తను అనవసరంగా సారీలు, థ్యాంక్సులు చెప్పడు. ఇలాంటి క్యారెక్టర్‌ని ఇప్పటివరకూ నేను చేయలేదు. ఇందులో నేను కొత్తగా కనిపిస్తా.' అని తెలిపారు కిరణ్ అబ్బవరం.

# మూడోసారి ముచ్చటగా?



విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయలేదు సమంత.

తెలుగుతెరపై ఆమె పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు సామ్ టాలీవుడ్ రీఎంట్రీకి ముహూర్తం కుదిరినట్టు విశ్వసనీయ సమాచారం. సమంతతో జబర్దస్త్, ఓ బేబీ సినిమాలను తెరకెక్కించిన లేడీ డైరెక్టర్ నందినీరెడ్డి ఇటీవలే సమంతకు ఓ కథ వినిపించారట. దానికి సామ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తున్నది. సమంత కెరీర్‌లోనే 'ఓ బేబీ'ని మెమరబుల్ మూవీ అని చెప్పొచ్చు. మరి ఈ సారి సమంతతో నందినీరెడ్డి ఎలాంటి సినిమా చేస్తారో చూడాలి.

## ముగిసిన మెడికల్ కోడింగ్ ట్రైనింగ్




ఖమ్మం, మార్చ్ 12 ( విజన్ ఆంధ్ర ): స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో గత మూడు రోజులుగా మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ మీద లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ టాస్క్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రోగ్రాం కు ట్రైనర్ గా సి హెచ్.నిఖిల్ చంద్ర లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ఉద్యోగ అన్వేషణలో కావలసిన శిక్షణను అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పి.ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రోజా రాణి మరియు టాస్క్ ఖమ్మం ఆర్ ఎం పి.దినేష్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ లో మెడికల్ కోడింగ్ ప్రాముఖ్యతని వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి.పవన్ కుమార్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత నోటిఫికేషనులకు ఎస్సీ వర్గీకరణ వర్తించదు: డాక్టర్ పిడమర్తి రవి

**సీఎం రేవంత్ ని బదనం చేయడానికి నిరాహార దీక్షలు**

**దీక్షల వెనుక బిజెపి**



వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అనే తీర్పు సుప్రీంకోర్టు ఇవ్వకముందే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అనేక నోటిఫికేషన్లు ఇచ్చిందని వాటికి ఎస్సీ వర్గీకరణ వర్తించదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత వచ్చే అన్ని నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ వర్తిస్తుంది అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన పిడమర్తి రవి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బధనం చేయడానికి బిజెపి పార్టీ మందకృష్ణ మాదిగ కొత్త నాటకానికి తేరలేపారని రిలే నిరాహార దీక్షల పేరుతో మాదిగలను తప్పుదోవ పట్టిస్తున్నారని,మందకృష్ణ ఎన్ని కుతంత్రాలు చేసినా వర్గీకరణ చేసిన క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే వస్తుందని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అరాచక పాలన వల్ల తెలంగాణ రాష్ట్ర యువత ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఎమ్మటే తెలంగాణ రాష్ట్రంలో అనేక ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసిందని వాటిని నింపే ప్రయత్నంలో తెలంగాణ ప్రభుత్వం వేలాది మంది యువతకు ఉద్యోగ కల్పన చేస్తుందని అన్నారు దాన్ని చూసి ఓర్వలేని బిజెపి మందకృష్ణ మాదిగ రిలే నిరాహారదీక్షలకు తెర లేపారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటే ఉంటారని అన్నారు. వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అడ్డుకోవడానికి మందకృష్ణ మాదిగ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఆ ప్రయత్నాలు ఏవి ఫలించక పాత నోటిఫికేషనులకు వచ్చిన ఫలితాలకు ఎస్సీ వర్గీకరణ వర్తింపచేయదు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని అనేక నాయకులు తమ జీవితాలను పండగ పెట్టి వర్గీకరణ కోసం అనేక కేసుల్లో ఇరుక్కున్నారని ఇది కృష్ణ మాదిగ ఒక్కని ఉద్యమం కాదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వలే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర మాదిగల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సాగిందని అన్నారు. కృష్ణ మాదిగ వర్గీకరణ ముసుగులో అనేక పార్టీలకు మద్దతు తెలిపి తన వ్యక్తిగతంగా అనేక లాభాలు పొందారని దానివల్ల మాదిగ జాతికి ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి మండలికి అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి చక్కటి వర్గీకరణ డ్రాప్ తో అందించిన శమీమ్ అక్తర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

తెలంగాణ ఉద్యమంలో నాపై మందకృష్ణ కుట్రలు పిడమర్తి రవి

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన నాపైన, నా నాయకత్వం పైన కృష్ణ మాదిగ అనేక కుట్రలు చేశాడని ఆ కుట్రలో భాగంగా ఆయన2018 అసెంబ్లీ ఎన్నికల లో కూడా నన్ను ఓడించడానికి ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన తిరువూరులో మాకం వేశారు. విద్యార్థి ఉద్యమానికి చైర్మన్ కానీయకుండా ఇఫ్లు లో సమావేశం పెట్టి నన్ను బహిష్కరించే కార్యక్రమం పెట్టినట్టు నాకు తెలుసనీ ఓయూ విద్యార్థి గర్జనలో నన్ను సభా అధ్యక్షత లేకుండా అధ్యక్ష వర్గం లో ఉండేటట్టుగా న్యూ డెమోక్రసీ ఆఫీసు నుంచి కుట్రమన్నాడని వాటినీ అన్నిటిని నేను తుత్తునియాలు చేశానని కృష్ణ మాదిగ కుట్రలను దాటుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ మాదిగ కృపాకర్ మాదిగ మేరీ మాదిగ గడ్డ యాదయ్య మాదిగ, డాక్టర్ మీసాల మల్లేశం, సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, పాలడుగు శ్రీనివాస్ మాదిగ, బోరెల్లి సురేష్, బోయిని ఎల్లేష్, నక్క మహేష్ దేవరకొండ నరేష్ జోగు గణేష్ పాల్గొన్నారు

## ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, మార్చి-12 ( విజన్ ఆంధ్ర ): పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు.కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తత అవసరం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 12,(95 న్యూస్): సైబర్ నేరగాళ్ల బరిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అనసూయ అన్నారు.బుధవారం నారాయణపేట మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో ఆర్బిఐ %ఽ% విడ్స్ ఎన్జీఓ ఆద్వర్యంలో గ్రామస్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అడిగే కేవైసీ చేయాలని,లక్కి లాటరీ గెలిచారని మొబైల్ ఓటీపీ చెప్తే,అనవసర లింకులు నొక్కితే అకౌంట్లోనీ డబ్బులు దోచేస్తారన్నారు.అలాగే జీవితాలు డబ్బుతో ముడిపడి ఉన్నాయని,ప్రతినెల ఆదాయం ఖర్చుల మధ్య వ్యత్యాసం తెలుసుకుని ముందుచూపుగా డబ్బును పొదుపు చేసి భవిష్యత్ అవసరాల కొరకు ఉంచుకోవాలన్నారు.బ్యాంక్ అకౌంట్ కల్గిఉన్న వారు బ్యాంక్ లలో అందుబాటులో ఉన్న పిఎం జె జె బివై,పిఎం ఎస్ బివై,ఎస్బిఐ జనరల్,లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసి ధీమాగా జీవించాలని,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలలో చేరాలనీ సూచించారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పథకాలలో చేరి ప్రజలు లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అనిల్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాస్ రూమ్లను ప్రారంభించిన తీగల నర్సిరెడ్డి

**1,50,000 విలువగల డిజిటల్ క్లాస్ రూమ్ల ఏర్పాటు**



పాలకవీడు మార్చి 12 (విజన్ ఆంధ్ర): బుధవారం పాలకవీడు మండలంలోని ఎల్లాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పారిశ్రామికవేత తీగల నర్సిరెడ్డి పద్మా రెడ్డి దంపతులు 1,50,000 విలువగల డిజిటల్ క్లాస్ రూమ్లను ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలకు ఎటువంటి సహాయం చేయడానికి అయినా నేను ఎప్పుడూ సిద్ధమే అని పేద విద్యార్థులు గొప్పగా చదువుకొని భావి భారత పౌరులుగా ఎదిగి మన ఉన్న ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు అన్నారు ప్రభుత్వ పాఠశాలకు ఇంత చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తీగల నర్సిరెడ్డి ని గ్రామంలోని యువత సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మండల ఎంఈఓ ఇంజమురి కాటయ్య, పాఠశాల ప్రిన్సిపల్ ఇసుఫ్, ధర్మ, వెంకట్ రెడ్డి, శ్రీలత, పెరుమళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు

## ఆస్థి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**- మదన్ పలి కార్యదర్శి, సోలిపేట రమేష్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 11 ( విజన్ ఆంధ్ర ) : ఆస్థి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మదన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సోలిపేట రమేష్ అన్నారు. ఇప్పటి వరకు 80 శాతం ఆస్థి పన్ను వసూలు చెశామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలో గల మదన్ పల్లి గ్రామంలో కార్యదర్శి సోలిపేట రమేష్ విజన్ ఆంధ్ర ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఆస్థి పన్ను, పన్నేతరలను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఆస్థి పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. బోయిని కంసమ్మ ఇంటి యజమాని వద్ద ఆస్థి పన్ను వసూలు చేసి రశీదు అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.


## నాకు న్యాయం చేయండి మున్సిపల్ కమిషనర్ కు బాధితుడు వినతి పత్రం

**- ప్లాటు స్థలంలోని ఆక్రమించిన నిర్మాణాన్ని కూల్చి వేయండి**

**- పర్మిషన్ లేకుండానే ఇంటి నిర్మాణం పూర్తి**

**- మున్సిపల్ కమిషనర్ కు బాధితుడు వినతి**

ఆర్మూర్, మార్చి 12 ( విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు తిరుమల కాలనీ లో ప్లాట్ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి తగు న్యాయం చేయాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజుకు బాధితురాలి భర్త ఏ. మురళి బుధవారం వినతి పత్రం అందజేశాడు. వెంచర్ నంబర్ 74/86 లో 1993 సంవత్సరంలో 163/3,164,165,166 ప్లాట్లను కొనుగోలు చేశానని భర్త ఏ.మురళి తెలిపారు. 2022 సంవత్సరంలో నిర్మాణం జరుగుతున్నప్పుడే మున్సిపాలిటీకి,పై అధికారులకు విన్నవించానని కమిషనర్ తో వాపోయాడు.ఇంటి నిర్మాణం జరుగుతున్న దశలోనే గతంలో మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమించిన ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి సుమారు మూడు షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు.నోటీసులు అందిన తర్వాత కూడా నా ప్లాటు స్థలాన్ని ఆక్రమించిన భూమన్న ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీ పర్మిషన్ లేదని,గోలి సత్యనారాయణ ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీ పర్మిషన్ ఉన్న తన స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం పూర్తి చేశారని చెప్పారు.సుమారు 50 అడుగుల ప్లాటు స్థలంలో



13.2 గజాలు,25 గజాలు మొత్తం 37.2 గజాల స్థలం ఆక్రమణకు గురైందని కమిషనర్ కు వివరించాడు. ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహించిన నాకే సరైన న్యాయం జరగకపోతే, సామాన్య ప్రజానీకానికి ఎలాంటి న్యాయం జరుగుతుందని తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ విషయంలో గతంలోనే జిల్లా కలెక్టర్ కు,ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు.నా స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి**

**ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**



పాలకవీడు మార్చి 12 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. పాలకవీడు పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నర్సింగ్ నరేష్ పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షా సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో విద్యార్థులు వారు అనుకున్న రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయుడు నరేష్ ను ఎంఈఓ కాటయ్య అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమతున్నీసా, నాగరాజు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న పేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 12,(విజన్ ఆంధ్ర): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అసెంబ్లీ లో బుధువారం నుంచి జరుగుతున్న సమావేశాలలో నారాయణపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శాసన సభ లో పాల్గొన్నారు.


## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యతవహించాలి

**గవర్నర్ ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు**

**అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారు**

**మహిళలకు 2500 ఇవ్వకుండానే మహాలక్ష్మి పథకం గేమ్ చేంజర్ అనడం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ మార్చ్ 12 :( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యత వహించాలని, హామీల అమలుపై బాధ్యత తీసుకోని సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అని నిలదీశారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని, స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదని, కాబట్టి బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.గరవ్నర్ ప్రసంగంపై స్పందిస్తూ ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనమేమీ లేదని, ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని విమర్శించారు. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామని స్పష్టం చేశారు. రూ. లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, దీని మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామన్న హామీని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, ఈ హామీని అమలు చేయకుండానే మహాలక్ష్మీ పథకం గేమ్ చెంజర్ అని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రాన్ని వెనక్కి నడిపిస్తూ పురోగమిస్తుందని శుద్ధ అబద్ధాలు చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరు తనానికి అద్దంపడుతోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు సంపూర్ణంగా రుణ మాఫీ, రైతు భరోసా అమలు చేయకుండానే గొప్పగా అమలు చేశామని చెప్పుకోవడం దారుణమని, ఇది ప్రభుత్వ అసమర్థతను తేటతెల్లం చేస్తున్నదని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాజీ సర్పంచ్ ల అరెస్ట్




పాలకవీడు మార్చి 12 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ నేడు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాజీ సర్పంచ్ లని పోలీసులు అరెస్టు చేయడం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సర్పంచులుగా చేసినటువంటి పనులకు సంబంధించిన బిల్లులను ఇప్పించకపోగా ఇలాంటి అరెస్టులకు పాల్పడడం ఏంటని బిఆర్ఎస్ పాలకీడు మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కిష్టిపాటి అంజిరెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి కేసులకు మేం భయపడమని మా బిల్లుల కోసం మేము ఎందాకైనా పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకీడు మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.